జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :325 పేజీలు 8 వెల : 5 ఆదివారం 17 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.
ప్రకటనదారులకు విజ్ఞప్తి...



## నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి



## ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వాగు

అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల



## యూరియా బాధలు పట్టని సర్కార్

ఎక్స్ వేదికగా వీడియో షేర్ చేసిన హరీష్ రావు



## త్వరలో 'ఆదరణ 3.0'
# పథకం అమలు

**గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకల్లో మంత్రి సవిత సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు కొల్లు రవీంద్ర, సవిత, అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు. చిత్రంలో ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, గౌతు శిరీష, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తదితరులు**

అమరావతి: 'సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. త్వరలో 'ఆదరణ 3.0' పథకానికి శ్రీకారం చుడుతున్నాం. ఈ పథకం ద్వారా గీత కార్మికులకు ద్విచక్రవాహనాలు అందజేస్తాం' అని బీసీ, చేనేత జౌళి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు ప్రభుత్వ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి సవిత మాట్లాడుతూ 'తాటి చెట్లు ఎక్కడానికి గీత కార్మికులకు అత్యాధునిక పరికరాలు అందిస్తాం. రంపచోడవరం ఉద్యాన పరిశోధన కేంద్రంలో తాటి ఉత్పత్తులను తయారు చేసి, గీత కార్మికుల ఉపాధి, ఆర్థిక వృద్ధికి చర్యలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..మారుమూల పల్లెటూరులో పేద కుటుంబంలో జన్మించిన గౌతు లచ్చన్న 95 ఏళ్ల వయసులోనూ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ బీసీ వర్గాలకు సంబంధించిన వారిని ప్రభుత్వం తరపున గౌరవించిన చరిత్ర తెదేపాకు మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ బొండా ఉమా, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, కేఈ ప్రభాకర్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మరోమారు పోలవరం కాఫర్ డ్యామ్‌కు దెబ్బ

పోలవరం: గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్‌కు వరదనీరు పోటెత్తింది. దీంతో ఎగువ కాఫర్ డ్యాంలో కొంత భాగం పాడైనట్టు- తెలుస్తోంది. 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతున కాఫర్ డ్యాంకు డ్యామేజ్ వాటిల్లినట్టు- చెబుతున్నారు. ఇప్పటికే 2022 ఆగస్ట్ భారీ వరదలకు ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్ కొంతమేర దెబ్బతింది. దిగువన బట్రస్ డ్యాం నిర్మాణం, ఎగువన ఎత్తు, వెడల్పు పెంచిన చోటే ఇప్పుడు కొంతమేర నిర్మాణం దెబ్బతిన్నట్టు- సమాచారం. అయితే, దీనివల్ల పెద్దగా నష్టం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు కూడా పూర్తి చేసినట్టు- అధికారులు వెల్లడించారు. కాపర్ డ్యాం నుంచి సీపేజ్ కొనసాగుతుండడంతో.. ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేస్తూ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు- తెలుస్తోంది.



## ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ పంపండి: లోకేశ్



అమరావతి: రాష్ట్రంలో మహిళా సాధికారత ఎలా ఉందో ప్రపంచానికి చాటుదామని విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి ట్యాగ్ చేయాలని మహిళలను కోరారు. సురక్షితంగా.. గౌరవంతో కూడిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మహిళకు కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు కల్పిస్తున్న ప్రతి ఉచిత బస్సు టికెట్ ఆశ, స్వేచ్ఛ, గౌరవంతో కూడినదని వ్యాఖ్యానించారు. ఇది స్వాతంత్య్రం, సమానత్వంతో కల్పించిన అవకాశం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు సాధికారత కల్పించడం గర్వంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు.

## బలహీనపడ్డ అల్పపీడనం

విశాఖపట్నం: అల్పపీడనం బలహీనపడడంతో ఆంధ్రాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ఒడిశా-ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు - చెప్పారు. ఈ రోజు పార్వతీపురం మన్యం జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్, ఆదివారం విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు- విశాఖ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు.



## కాళేశ్వరం..మేడిగడ్డను కూల్చే కుట్రలు

కేసు నమోదయినా ఎందుకు పురోగతి లేదు

సిబిఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి

బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్



## రేవంత్ తీరుతో నిర్మాణరంగం కుదేలు

కెసిఆర్ వైభవం కల్పిస్తే..రేవంత్ దెబ్బతీసారు

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ విమర్శలు



## ఉలిక్కిపడిన ధర్మవరం..
## ఉగ్రసంస్థలతో లింకులపై
## నోరు విప్పని నూర్ మహమ్మద్

ఉదయం

## నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి



హైదరాబాద్: నక్సలైట్లే దేశ భక్తులని కొంత మంది అర్బన్ నక్సలైట్లు- చూపే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. నక్సలైట్లు ఏ దేశానికి భక్తులు?.. నక్సలిజాన్ని అంత మొందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం.. నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం.. ఛత్తీస్‌గఢ్ లో పేదరిక నిర్మూలన జరిగిందా.. జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేదు.. నక్సలైట్లు- తుపాకీ గొట్టం ద్వారా సాధించినది ఏమిటి? అని ప్రశించారు. భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. అయితే, భారతదేశంలో నక్సలిజం నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యింది అని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ నక్సల్స్ తో చర్చలు జరుపాలని కోరారు.. అపరేషన్ కాగార్ ఆపాలని కోరారు.. రేవంత్ రెడ్డికి నక్సలిజంపై ద్వంద విధానం ఉంది.. రాష్ట్రంలో నక్సలైట్స్ పై నిషేధం విధించారు.. కేంద్రం మాత్రం చర్చలు జరపాలని అంటారు అని ఎద్దేవా చేశారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వాగు

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల



హైదరాబాద్:భారీ వర్షాలతో మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో జిల్లా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రమత్తం చేశారు. శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.50 అడుగుల మేర ప్రవహిస్తోందని పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముందస్తు.. సహాయక చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు-
చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్లలోని ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను ఆదేశించారు. మంత్రి తుమ్మల ఆదేశాలతో అధికార యంత్రాంగం చర్యలు మొదలుపెట్టింది. మున్నేరు పరివాహక ప్రాంతంలోని డివిజన్లో పర్యటిస్తూ.. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తున్నారు అధికారులు. ఖమ్మం వద్ద ఉధృతంగా మున్నేరు ప్రవహిస్తుంది. 15 అడుగుల మేర ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. 16 అడుగులకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది. ఈ రాత్రికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు- అధికారులు చెబుతున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలను శాటిలైట్ ద్వారా గుర్తించి ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించింది.

## యూరియా బాధలు పట్టని సర్కార్



హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం అన్నదాతలు పడరాని పాట్లు- పడుతున్నా..ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని బిఆర్ఎస్ మండిపడింది. ఒక్క యూరియా బస్తా కోసం నిద్రాహారాలు మాని రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద పడిగాపులు గాస్తున్నారు. భారీ క్యూలైన్‌లో నిల్చున్నప్పటికీ చివరి రైతు వరకు దొరుకుతుందో.. దొరకదో తెలియని అయోమయ పరిస్థితి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. మహబూబాబాద్ జిల్లా గూడూరులో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థకు సంబంధించిన వీడియోను మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ముసురు వానలో రైతన్నలు రోడ్డెక్కితే.. రేవంత్ సర్కార్ మాత్రం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో అన్నదాత కలత చెందుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. యూరియా కూడా సరఫరా చేయలేని దిక్కుమాలిన ప్రజాపాలన ఇది అని నిప్పులు చెరిగారు. అభయహస్తం కాదు.. రైతన్నల పాలిట భస్మాసుర హస్తం అయ్యింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు విమర్శించారు.

## బస్సు ప్రయాణంలోనూ మోసమా?

విశాఖపట్నం: ఉచిత బస్సు పేరుతో మహిళా ఆశలను బస్ టైర్ల కింద తొక్కేశారంటూ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. శనివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళను మోసం చేశారంటూ చంద్రబాబు సర్కార్‌ని నిలదీశారు. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ మహిళను మోసం చేశారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 16రకాల బస్సులు ఉంటే కేవలం ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. ఎన్నికలు ముందు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సుల్లో ప్రయాణం చేయొచ్చంటూ హామీ ఇచ్చారు. శ్రావణ శుక్రవారం రోజున మహిళలను చీటింగ్ చేశారు. మహిళలను మోసం చేయడం సూపర్ హిట్ నా..?. చీఫ్ మినిస్టర్ అంటే చంద్రబాబు చీటింగ్ మాస్టర్‌గా మారారు. కూటమి ప్రభుత్వం అంటే కోతల ప్రభుత్వంగా మారిందని వరుదు కల్యాణి దుయ్యబట్టారు. 16పదహారు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహిళలకు అనుమతి ఇవ్వాలి. పది 15 బస్సులు మారితే గానీ
తిరుపతి వెళ్లడం సాధ్యం కాదు. లగేజీతో మహిళలు 15 బస్సులు మారి తిరుపతి వెళ్లగలరా..?. తిరుపతి శ్రీకాళహస్తి కాణిపాకం అన్నవరం, విజయవాడ నో ఫ్రీ బస్.. రెండున్నర కోట్ల మంది మహిళను మోసం చేశారు. చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానాల ఖర్చు తగ్గించుకుంటే మహిళలు అందరూ అన్ని బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చని అంటూ వరుదు కల్యాణి కళ్యాణి వ్యాఖ్యానించారు.
లోకేష్ మీ మేనత్తలు ఏనాడైనా మీ నాన్నకు రాఖీలు కట్టారా?. మీ ఇంటి శుభకార్యాల్లో మీ మేనత్తలను మీ నాన్నా పిలిసారా?. హెరిటేజ్‌లో ఎంత వాటా మీ నాన్న మీ మేనత్తలకు ఇచ్చారు?. మహిళా గౌరవం గురించి మాట్లాడే అర్హత లోకేష్‌కు ఉందా?. పవన్ కళ్యాణ్ తల్లిని పది కోట్లు- ఖర్చు చేసి లోకేష్ తిట్టించలేదా? అంటూ వరుదు కల్యాణి ప్రశ్నించారు.

# కాళేశ్వర..మేడిగడ్డను కూల్చే కుట్రలు




హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ రిపేర్లు చేయకుండా, నీటిని ఎత్తపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు- చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్దాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళ్లు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళ్లు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్ళలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడటంలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీ-టె-యిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పిల్లర్లకు ఎక్కడా క్రాక్ రాదని ఇంజనీరింగ్ నిపుణులు చెప్తున్నారు. దీని వెనుక రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారా లేదా అనేది సిట్ ఏర్పాటు- చేసి తేల్చాలి. అసలు అక్కడ చిన్నస్థాయిలో ఏమైనా భూకంపాలు వచ్చాయా
లేదా అనేది తేల్చాలి. పేలుళ్ల కోణంలో ఎందుకు విచారణ జరగలేదు. పేలుళ్లపై ఇప్పటివరకు ఎవరి స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

### పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ

### డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి



హైదరాబాద్: దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ- సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు- నమ్రత ఒప్పుకొన్నారు.
ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ- సెంటర్‌ను స్థాపించారు. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు
వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. - టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్
సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు- మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామీఇ÷-చారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

### సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్

### సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్




వాషింగ్టన్: ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు-చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా.. వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమే..!
వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

## ఉలిక్కిపడిన ధర్మవరం.. ఉగ్రసంస్థలతో లింకులపై నోరు విప్పని నూర్ మహమ్మద్




ధర్మవరం: పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో ఫోన్‌లో చాటింగ్ చేస్తున్న శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం యువకుడు నూర్ మహ్మద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్ఐఏ, కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి కీలక సమాచారం అందడంతో అప్రమత్తమైన ధర్మవరం పోలీసులు గత కొద్ది రోజులుగా అతనిపై నిఘాపెట్టారు. నిన్న రాత్రి నూర్ మహమ్మద్ ఇంటి పరిసరాల్లో రెక్కీ నిర్వహించారు. తెల్లవారుజామున డీఎస్పీ నర్సింగప్ప ఆధ్వర్యంలో పోలీసుల బృందం నిందితుడి ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అతను ధర్మవరం మార్కెట్ సమీపంలోని సల్మాన్ బిర్యానీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.నూర్.. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థల ప్రభావానికి లోనైనట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడు పాక్‌లోని ఉగ్రసంస్థలతో నిత్యం వాట్సాప్ చాటింగ్ చేస్తూ.. సుమారు 30 ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా ఉన్నట్టు గుర్తించారు. నిందితుడి ఇంట్లో కొన్ని సిమ్ కార్డులు, ఉగ్రవాదాన్ని ప్రేరేపించే పుస్తకాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని విశ్లేషిస్తున్నారు. సిమ్ కార్డులు ఎక్కడ కొనుగోలు చేశాడు? ఎలా వినియోగిస్తున్నాడు? ఒక్కో సిమ్ కార్డుతో ఎన్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో సభ్యుడిగా ఉన్నాడు? ఏయే విషయాలపై చాటింగ్ చేశాడన్న విషయాలను పరిశీలిస్తున్నారు. ఫోన్ కాల్స్‌కు సంబంధించిన సమాచారం కోసం ఆయా సిమ్ నెట్ వర్క్ సంస్థల నుంచి సేకరించేందుకు అధికారికంగా మెయిల్స్ పెడుతున్నారు. సింధూర్ ఘటన తరువాత పాకిస్థాన్‌లోని తీవ్రవాద సంస్థలతో నూర్ మహమ్మద్ ఎక్కువ సార్లు మాట్లాడినట్టు సమాచారం.నిందితుడు నూర్ మహమ్మద్‌ను పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారించారు. నిందితుడి కుటుంబంలో తగాదాల కారణంగా భార్య.. నూర్ మహమ్మద్‌ను వదిలి వేరుగా ఉంటున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే తాడిపత్రిలో ఓ మహిళతో ఇతనికి వివాహేతర సంబంధం ఉన్నట్టుగా గుర్తించిన పోలీసులు.. ఆమె గురించి మధ్యాహ్నం వరకు విచారించారు. పాకిస్థాన్ తీవ్రవాద సంస్థలతో ఆ మహిళకు కూడా ఏమైనా సంబంధాలు ఉన్నాయా?అన్న కోణంలో ప్రశ్నించారు. మార్కెట్ సమీపంలోని సల్మా బిర్యానీ హొటల్ చుట్టపక్కల కూడా నిందితుడికి సంబంధించిన కొంత సమాచారాన్ని పోలీసులు సేకరించారు. నిందితుడు నూర్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, సాయంత్రం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కదిరిలో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. నూర్ మహమ్మద్‌కు న్యాయమూర్తి ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు. అనంతరం నిందితుడిని ధర్మవరం పోలీసులు కడప జైలుకు తరలించారు.నూర్ మహమ్మద్‌ను విచారిస్తుండగానే ధర్మవరం ఎర్రగుంట కాలనీకి చెందిన రియాజ్ అనే ఆటో డ్రైవర్ భారతదేశానికి వ్యతిరేకంగా, పాక్‌కు అనుకూలంగా వాట్సాప్ డీపీ పెట్టుకున్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. రియాజ్‌ను కూడా అదుపులోకి తీసుకొని డీఎస్పీ కార్యాలయంలో విచారిస్తున్నారు. అయితే, నూర్ మహమ్మద్‌కు, రియాజ్‌కు సంబంధాలున్నట్లు పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదనేది సమాచారం.

## సెలవులతో శ్రీశైలంలో భక్తుల రద్దీ

### భారీగా తరలి వచ్చిన భక్తులు

నంద్యాల:శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం భక్తులు తరలివస్తున్నారు. వారాంతపురు వరుస సెలవులు రావటంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పవిత్రమైన శ్రావణమాసం... జనాలు గుళ్ల బాట పట్టారు.
శ్రావణమాసం చివరి వారం కావడంతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి పో-టె-త్తారు. మల్లన్న క్షేత్రంలో భక్తులు రద్దీ భారీగా పెరిగింది. కృష్ణాష్టమి విశేషమైన రోజు కావడంతో భక్తులు తెల్లవారుజామున పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తుల రద్దీ కారణంగా ఈనెల 18 వరకు శ్రీస్వామివారి గర్భాలయ,అభిషేకాలు సామూహిక అభిషేకాలు.. నిలిపివేశారు. శ్రీమల్లికార్జునస్వామివారి స్పర్శ దర్శనం
కూడా రద్దు చేసి భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్సులు భక్తులతో నిండిపోయాయి. సర్వదర్శనానికి గంటల తరబడి వేచి చూస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు గంట నుండి 2 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు కలుగకుండా అల్పాహారం... మంచినీరు ...బిస్కెట్స్... పాలు అందిస్తున్నామని ఆలయ ఈవో తెలిపారు.

## యువతకు వల వేసిన బీహార్ సిఎం

పాట్నా: బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటించారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యంగా పెట్టు-కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది.

# శాస్త్రోక్తంగా గోపూజ

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం శనివారం రోజు 16.08.2025 ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీగోకులంలో గోపూజను నిర్వహించింది. ప్రతినిత్యం ఆలయంలో ప్రాతకాల సమయంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించబడుతున్నప్పటికీ, కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రోజు నిత్యసేవతో పాటు విశేషంగా గోపూజ జరిపించబడింది. శాస్త్రోక్తంగా జరుపబడిన ఈ గోపూజలో ముందుగా ఆలయప్రాంగణంలోని గోకులములో గోవులకు, గోవత్సాలకు (ఆవుదూడలకు) పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ విశేష కార్యక్రమములో ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూజాసంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పములో సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, పాడిపంటలతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు మొదలైనవి నిరోధించబడాలని, అందరికి శ్రేయస్సు కలగాలని చెప్పబడింది. ఆ తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకుగాను ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఉపచారాలతో అనంతరం శ్రీసూక్తంతోనూ, గో అష్టోత్తరమంత్రంతోనూ, గోవులకు షోడశ పూజాదికాలు జరిపించబడ్డాయి. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించబడ్డాయి. తరువాత దేవస్థాన గో సంరక్షణశాలలో కూడా శ్రీకృష్ణుని పూజ, గో పూజ జరిపించబడ్డాయి. మన వేదసంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉంది. మన వేదాలు ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు మొదలైనవన్నీ కూడా గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొన్నాయి. గోవు సకల దేవతలకు ఆవాస స్థానం కావడం చేత గోవును పూజించడం వలన దేవతలందరినీ పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గోపూజను ఆచరించడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని, శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా జగన్మాత లలితాపరమేశ్వరి గోవురూపంలో భూమిపై సంచరిస్తుందని. చెప్పబడుతోంది. కాగా తాను చేసిన ప్రతిపనిలోనూ వైశిష్ట్యాన్ని బోధించిన శ్రీ కృష్ణపరమాత్మ ఆవుల మంద అధికంగా ఉన్న కారణంగా గోకులంగా పేరొందిన వ్రేపల్లెలో పెరిగి గోవులను కాసి, గోపాలునిగా పేరుగాంచి, గోవుయొక్క అనంత మహిమను లోకానికి తెలియ జేశాడు. ఈ కారణంగానే గోకులాష్టమి రోజున గోవును పూజించడం సంప్రదాయం అయింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావుదంపతులు, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో గౌతు లచ్చన్న కు ఘన నివాళులు

# ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరవింద్ బాబు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఆగస్టు 16 :**



పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ హాల్ నందు ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ అధికారుల ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, నరసరావుపేట తహసిల్దార్ వేణుగోపాల్ రావు, బీసీ వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కే. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, బడుగుల ఆరాధ్య దైవం గౌతు లచ్చన్న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు అని, రైతు బాంధవుడు అని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్నను బడుగులు ఆరాధ్య దైవంగా భావిస్తారని, కొనియాడారు. సర్దార్ లచ్చన్న 116వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు బీసీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. లచ్చన్న శ్రీకాకుళం జిల్లా పలాస ప్రాంతంలోని, బలహీన వర్గాలకు చెందిన గీత కార్మిక గౌడ కులానికి చెందిన వారన్నారు. తన 17 ఏండ్ల వయస్సులోనే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న యువకిశోరం అని అన్నారు. 33 ఏండ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమానికి దక్షిణ భారతదేశం నుండి నాయకత్వం వహించారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్ర బహిష్కరణ, శాసనోల్లంఘన ఉద్యమాలు నిర్వహించి, ప్రజలచే "సర్దార్"బిరుదుతో పిలిపించుకున్న మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడన్నారు. ఈ సమావేశంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యామా మురళి మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి పూర్వం, ఆ తరువాత కూడా రాజకీయాలను ఆయన తీవ్రంగా ప్రభావితం చేశారన్నారు. 5 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా, మరోసారి ఎమ్మెల్సీగా సమర్థవంతంగా పనిచేసిన బడుగు వర్గాల నాయకులు అని అన్నారు. మొట్టమొదటి ఆల్ ఇండియా కిసాన్ మహాసభను మన రాష్ట్రంలో నిర్వహించిన వారి గా, ఆయన మన రాష్ట్రంలో పుట్టడం మనకు గర్వకారణమన్నారు. ఈ సమావేశంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ, బడుగు వర్గాలకు దేవాలయ ప్రవేశం కల్పించడం కోసం, హరిజనవాడల్లో హరినామ సంకీర్తనలు పాడిస్తూ, వారికి ఆలయ ప్రవేశం కల్పించి, అంటరానితనం నిషేధం చేసి చూపించారన్నారు. జై ఆంధ్ర ఉద్యమం చేపట్టి, పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఆవశ్యకతను, ఆనాడే గుర్తించి పోరాడిన నాయకుడు గౌతు లచ్చన్న అని అన్నారు. అట్టి గొప్ప మహా నాయకుని జయంతి-వర్ధంతులను ప్రభుత్వమే నిర్వహించడం అభినందనీయమని, అందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం తరఫున కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నాగారపు గురు ఆంజనేయులు, సుతారం విశ్వేశ్వరరావు, ఫణిదం బోసు బాబు, అప్పారావు, నాగరాజు, గౌడ సంఘ నాయకులు ఎడవల్లి కొండలు, ఎరగాని వెంకట్ (లడ్డు), పేరం రామకృష్ణ, వుప్పాల మహేష్, బెల్లంకొండ రూపేష్, పోతురాజు మల్లీ, ఉసిరికాయల తిరుమలరావు, బెల్లంకొండ సైదులు ఎరగని నరసింహారావు, ఉప్పాల భాస్కరరావు, యరగాని నారాయణ, ఇల్లూరి పుల్లయ్య, ఏరువా శ్రీనివాసరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, గాలి వాసు, కంచర్ల వెంకటేష్, లంగోతి ఏడుకొండలు, పి నాగేశ్వరావు అమరేష్ రాంబాబు, మల్లాల మల్లికార్జున రావు, పాలడుగు పుల్లారావు, కంచర్ల కొండలు మురపాకుల అంజి మందాడి ఫణి మేకపోతుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి హైదరాబాదుకు చెందిన వెంకట కామేశ్వరరావు రూ. 1,01,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు యం. రవికుమార్‌కు అందజేయడం జరిగింది. అనంతరం దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

# శ్రీశైల దేవస్థానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శ్రీశైలం దేవస్థానంలో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, పలువురు శాఖాధిపతులు, విభాగాధిపతులు, సిబ్బంది. శివసేవకులు, ఎస్.పి.ఎఫ్ సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలనా కార్యాలయభవన ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో ముందుగా ఆలయసంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతిపూజ జరిపించ బడింది. తరువాత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పమాల అర్పించబడింది. అనంతరం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది, పతాకవందనం చేశారు. తరువాత కార్యనిర్వహణాధికారి జాతీయపతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయగీతం ఆలాపించబడింది. అనంతరం కార్యనిర్వహణాధికారివారు ప్రసంగిస్తూ ఎందరో దేశభక్తుల, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను వివరించారు. ఇంకా వారు తమ ప్రసంగంలో గత సంవత్సరకాలములో దేవస్థానం సాధించిన ప్రగతిని తెలియజెప్పారు. క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకు అధికమవుతోందని, భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాలు కల్పించాల్సి అవసరం ఉందన్నారు. భక్తుల రద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాల కల్పనకు దేవస్థానం తగు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు, క్షేత్రాన్ని అధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. క్షేత్రాభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని పేర్కొన్నారు. సిబ్బంది అందరు కూడా క్షేత్రాభివృద్ధిలో తమవంతు పాత్రను పోషించాలన్నారు. ఈ ప్రసంగంలో వారు దేవస్థానంలోని ఆయా విభాగాలు గత సంవత్సరకాలంగా సాధించిన ప్రగతిని కూడా వివరించారు. కాగా కార్యక్రమములో భాగంగా పతావిష్కరణ తరువాత శ్రీ సాయిలిక్షితశ్రీ, లిక్షితా శ్రీ నృత్య కళాశాల, నందికొట్కూరు వారు దేశభక్తి గేయాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు.

# వర్షపు నీరు నిల్వకుండా చూడాలి

# రానున్న 2 రోజులు అప్రమత్తంగా ఉండాలి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిల్లాకేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను శనివారం నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఎఫ్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ. నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# గీతా మందిరంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ...

**హాజరైన పలువురు ప్రముఖులు..**

**శ్రీకృష్ణ పరమాత్మ జననంపై ప్రత్యేక గోష్టి**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని వరుణ్ హై స్కూల్ సమీపంలో ఉన్న శ్రీ మద్భాగవద్గీత పారాయణ మందిరము నందు కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఉదయం అంగరంగ వైభవంగా, నిర్వాహకులు బొమ్ము వీర గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీకృష్ణ పరమాత్మ కు ప్రత్యేక పూజలు, సేవా ప్రార్థనలు చేసిన అనంతరం భాగవతము, శ్రీమద్ భగవద్గీత లో ఉన్న అధ్యాయాల పారాయణం, తదితర కార్యక్రమాలు, శ్రీ చిన్మయా మిషన్ వారి ఆధ్వర్యంలో అద్భుతంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్మ అవతార ప్రారంభం గురించి, చెన్నారెడ్డి సార్, కూలంకుషంగా సభ్యులకు వివరించారు. ఏమన్నారంటే

హిందూ పురాణాల ప్రకారము శ్రీ విష్ణుమూర్తి దశావతారాలను ఎత్తిన సంగతి తెలిసిందే ,. అలా ఏడవ అవతారంలో, శ్రీకృష్ణావతారాన్ని సంపూర్ణంగా పూర్తి చేశారు. ఈ అవతారంలో పుట్టినప్పటినుంచి శ్రీకృష్ణుడు లీలలు ప్రారంభించాడు. పసితనములో అల్లరి చిల్లరిగా, యుక్త వయసులో ప్రేమికునిగా, రాజనీతిజ్ఞునిగా, సలహాదారుగా, యోధునిగా తన పాత్రలను అన్నింటిని సంపూర్ణ స్థాయిలో పోషించినాడన్నారు. చిన్నతనములోనే తన మేనమామ అయిన కంసుడిని సంహరించాడు. రాక్షస గుణాలు కలిగిన కంసుడు పెరిగి పెద్దవాడై తన తండ్రి ఉగ్రసేనుని చెరసాలలో బంధించాడు. ఆ తరువాత మధుర రాజుగా సింహాసనాన్ని అధిష్టించి, ఆ కంసుడు జరాసంధుని కూతుళ్లు ఆస్తి, జాస్తి, అనే ఇద్దరినీ పెళ్లి చేసుకున్నాడు. రాక్షస గుణాలున్నప్పటికీ, తన పినతండ్రి కూతురు, చెల్లివరస అయిన, దేవకిని, కంసుడు చాలా ప్రేమగా చూసుకుని, వసుదేవునికి ఇచ్చి పెళ్లి చేసి, అత్తారింటికి పంపే సమయంలో, ఆకాశవాణి వచ్చి, కంసుడి సంహారము దేవకీదేవి అష్టమ గర్భంలో జన్మించే శిశువు ద్వారానే కలుగుతుందని చెప్పి హెచ్చరించింది. దీంతో కంసుడు, వసుదేవుడు దేవకీదేవి, లను మధుర జైలులో బంధించి, వారిద్దరికీ పుట్టిన బిడ్డలను పుట్టిన వెంటనే పురిటిలోనే చంపేస్తూ ఉంటాడు . శ్రావణమాసంలో 8వ రోజు భయంకరమైన ఉరుములు మెరుపులతో మధురలో వర్షం కురుస్తూ ఉంది అకస్మాత్తుగా ఆ జైలు గదిలో విష్ణుమూర్తి వారికి ప్రత్యక్షమై నేను ఈరోజు అర్ధరాత్రి మీ కుమారుడిగా జన్మించబోతున్నానని తెలిపి మరియు వాసుదేవా నీకు నేను జన్మించిన వెంటనే బాలకుడిని నన్ను గోకులంలో నందగోపాలుడు ఇంట్లో వదులుమని తెలిపి మాయమవుతాడు ఆరోజు అర్ధరాత్రి, దేవకీదేవి నల్లనయ్య కృష్ణుడికి జన్మనిస్తుంది. ఆ పిల్లాడు పుట్టగానే, జైలుకు కాపలాకాస్తున్న భటులంతా మూర్ఛ పోతారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనీ

# వెంగల్ రావు నగర్ డివిజన్ పరిధిలోని



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈ సమావేశంలో పాల్గొన్న అజారుద్దీన్, కార్పొరేషన్ చైర్మన్ లు అనిల్ ఈరవర్తి, జంగా రాఘవ రెడ్డి, రాయల్ నాగేశ్వర రావు, గుత్తా అమిత్ రెడ్డి, కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి , బూత్ ఇన్చార్జి లు, ఇతర ముఖ్య నేతలు.


మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్య కారణాల వల్ల వచ్చింది. జూబ్లీహిల్స్ లో చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలిగతంలో ఈ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందిఅధికారంలో ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ గెలిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందికొత్త రేషన్ కార్డులు అందిస్తున్నాం. ఎన్నిక వచ్చిందని జూబ్లీహిల్స్ కే రేషన్ కార్డులు పరిమితం కాలేదు.. రాష్ట్రంమొత్తం రేషన్ కార్డులు అందిస్తున్నాంసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం. హైదరాబాద్ లో రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్ వ్యవస్థ అభివృద్ధి చేస్తున్నాంహైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపే విధంగా అభివృద్ధి చేస్తున్నాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో కృష్ణా, గోదావరి జలాలు తప్ప అదనంగా ఒక చుక్క నీరు కూడా తేలేదుహైదరాబాద్ మౌలిక సదుపాయాలు కల్పించడం లో గత ప్రభుత్వం విఫలం అయింది. నడుస్తున్న బండి కి మరింత మద్దతు ఇచ్చి ..హైదరాబాద్ అభివృద్ధి మరింత జరగాలి నగరంలో ఎక్కడ చూసినా జూబ్లీహిల్స్ గెలుస్తుంది అని వినబడాలి. హైదరాబాద్ మరింత అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలి ఈ ఉప ఎన్నిక జూబ్లీహిల్స్ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవాలి. జూబ్లీహిల్స్ రూపు రేఖలు మార్చుకోవాలిఎక్కడికి వెళ్లినా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుస్తుంది అనే మాట తీసుకోవాలి.

# చెంచు గిరిజనులఇండ్ల మీదికి తారుబాలు పట్టాలు మంజూరు చేయాలి



**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**

శ్రీశైలం నియోజవర్గం లో కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ ప్రకాశం గుంటూరు, కర్నూలు నంద్యాల జిల్లాల పరిధిలో చెంచు గిరిజనులు స్లాపులు పగిలిపోయి ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల చెంచు గిరిజనుల నివాస గృహాలు లోపల పగిలిపోవడంతో నీరు కారి తినుబండారాలు బట్టలు తడిసిపోతున్నాయన్నారు. ఊరి గుడిసెలో నివాస ఉంటున్న చెంచుల పరిస్థితి దీనంగా ఉందిని ఒకపక్క వర్షాలు విషజ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని గూడాలలో చుట్టూ విపరీతమైన చెట్లు పెరగడంతో పాములు తేళ్లు వన్య మృగాలు వారిపై దాడులు చేస్తున్నాయని తక్షణమే తార్బాలు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. గూడెం లో ఉన్న చెట్లను గ్రామీణ ఉపాధి పనులు కింద శుభ్రం చేయాలని అడవిలో గూడాలకు చుట్టూ కంచ ఏర్పాటు చేయాలని జ్వరాలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలి చెంచులకు మెరుగైన వైద్య సేవ అందించాలి కోరారు. ఈ కార్యక్రమంలో. %TUCI% వై సీను పి మల్లికార్జున ఎస్కే శిక్షావలి గోపాల్ నాయక్. నాగరాజ్ దాసరి వెంకన్న. భ్రమరాంబ. పార్వతి దోర్నాల మండల అధ్యక్ష కార్యదర్శులు కే వెంకటేశం దంసాని వెంకటేశం. పి ఆనంద్ కిరణ్. చిన్న నాగన్న. గంగన్న. కుడుముల గురవయ్య. నాగన్న. తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణుని, గోపిక వేషాధారణలో అలరించిన చిన్నారులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని గల వివిధ గ్రామాల యందు చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలతో అలరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తల్లిదండ్రులు చిన్నారులను చక్కగా కృష్ణుని మరియు గోపికల వేషాధారణలో అలంకరించారు.

అదేవిధంగా తుగ్గలి లోని నోవి స్కూల్ నందు, సాధన స్కూల్ నందు ఉపాధ్యాయులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కూడా వారు నిర్వహించారు. తుగ్గలి, జొన్నగిరి తదితర గ్రామాల యందు ప్రబోధా సేవా సమితి సభ్యులు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

ఉదయం న్యూస్



# మన జీవితంలో ఏదైనా తప్పు జరిగినప్పుడు

## దానిని ఒక అవకాశంగా మార్చుకునే సమర్థత మనకు ఉందా?

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఒకరోజు ఒక రైతు యొక్క ఎద్దు బావిలో పడిపోయింది ఎద్దు గంటల తరబడి బిగ్గరగా అంకెలు వేస్తూ వేదన పడుతూ ఉంది. అది విన్న రైతు దానిని ఎలా బయటకు తీయాలా అని చాలాసేపు ఆలోచించాడు.
కానీ ఎద్దును బయటకి తీసే మార్గం అతనికి కనిపించలేదు చివరకి, ఆ ఎద్దు చాలా ముసలిదైపోయింది కాబట్టి, దానిని రక్షించడం వల్ల ఏమీ ప్రయోజనం లేదని, ఆ బావిలోనే దానిని పాతిపెట్టాలని నిర్ణయించుకున్నాడు.
రైతు తన ఇరుగు పొరుగు వారినందరినీ సహాయం కోసం పిలిచాడు. అందరూ పారలు తీసుకుని బావిలోకి మట్టి తవ్వి పోయడం ప్రారంభించారు. ఎద్దుకు ఏం జరుగుతోందో అర్థం అయ్యి, గట్టిగా అరుస్తూ, అంకెలు వేయడం మొదలుపెట్టింది. కానీ కాసేపటికి ఆశ్చర్యకరంగా, అకస్మాత్తుగా నిశ్శబ్దంగా అయిపోయింది. అందరూ మౌనంగా బావిలో మట్టిని పోస్తూనే ఉన్నారు. రైతు బావిలోకి తొంగిచూసి, ఒక్కసారిగా ఆశ్చర్యపోయాడు. ఆ ఎద్దు చాలా ఆశ్చర్యకరంగా, తన వీపుపై పడిన మట్టిని తన కదలికలతో క్రిందపడేలా చేస్తోంది, ఆ క్రింద పడిన మట్టి మీద ఒక అడుగు వేసి పైకి ఎక్కుతోంది. రైతు, ఇరుగు పొరుగువారు తమ గడ్డపారలతో మట్టిని ఎద్దుపై వేస్తున్నకొద్దీ, అది దానిని క్రింద పడేసి, ఆ మట్టి కుప్పపైకి ఎక్కుతోంది. అలా పైకి ఎక్కుతూ, కాసేపటికి, అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ, ఎద్దు బావి అంచుకు చేరుకుంది, వెంటనే బయటకు దూకేసింది. మిత్రులారా, మన జీవితంలో కూడా చాలా రకాలుగా మనపై బురద జల్లేవారుంటారు. ఉదాహరణకు, మనల్ని ముందుకు వెళ్లనీయకుండా ఎవరైనా అనవసరంగా విమర్శించవచ్చు. ఎవరైనా మన విజయం చూసి అసూయపడవచ్చు, ఏ కారణం లేకుండా మన గురించి చెడుగా మాట్లాడవచ్చు.
అటువంటి పరిస్థితిలో, మనం నిరాశ, నిస్సహాయతల బావిలో ఉండిపోతాం, లేదా ఆ ఎద్దు నేర్చుకున్నట్లుగానే, అన్ని రకాల విమర్శలను ధైర్యంగా ఎదుర్కొని, వాటిని ఒక అవకాశంగా మార్చుకునే సమర్థతను మనం పెంచుకుంటాం. అప్పుడు జీవితపు వర్ణాలు పూర్తిగా పరివర్తన చెందుతాయి.
మనం బాధలను అంగీకరించడం నేర్చుకుంటే, వాటి ప్రయోజనం ఏమిటో మనం అర్థం చేసుకోగలుగుతాం.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థలం ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

ఉదయం న్యూస్ వనపర్తి.



మంత్రి కి ధన్యవాదాలు తెలిపిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా కమిటీ సభ్యులు
అమరచింత పట్టణం నందు ఉన్న మస్తీపూర్ క్రాస్ రోడ్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకై అమరచింత పట్టణ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ సభ్యులు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ని కలిసి విగ్రహ స్థలం ఏర్పాటుకై అనుమతి కోరగా మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి విగ్రహ స్థలం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా అమరచింత పట్టణ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ సభ్యులు మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం శ్రీశైలం ప్రాంగణం నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీశైలం ప్రాంగణం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీశైలం ప్రాంగణం పీఠాధిపతి డాక్టర్ ఎం. శ్రీనివాసరావు గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుకుంటూ ప్రజలందరూ దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారతదేశ చరిత్రలో అత్యంత ప్రాధాన్యమైన రోజు అన్నారు. 1947 ఆగస్టు 15న, దశాబ్దాల పాటు సాగిన బ్రిటిష్ వలస పాలన నుంచి మన దేశం విముక్తి పొందింది. ఈ రోజు మనకు కేవలం ఆనంద దినమే కాదు, అది స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకునే రోజు కూడా, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు,సుభాష్ చంద్రబోస్, రాణి లక్ష్మీబాయి వంటి మహనీయుల త్యాగమే మనకు ఈ స్వేచ్ఛను అందించింది తెలిపారు. 1947లో మొదలైన స్వతంత్ర భారత ప్రయాణం ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా నిలిచింది. మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన ప్రజాస్వామ్య సూత్రాలు, సమాన హక్కులు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ %-% ఇవన్నీ మన దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీశైలం ప్రాంగణం బోధన బోధనేతర సిబ్బంది, ఎం ఏ విద్యార్థులు, పీహెచ్డీ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల భవిష్యత్తుకు ప్రభుత్వం బంగారు బాటలు

ఉదయం న్యూస్



దేశంలో ఎక్కడ లేనివిధంగా పింఛన్ల కార్యక్రమం రాష్ట్రంలో నడుస్తోంది. క్రమం తప్పకుండా,ప్రతినెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి 4000 రూపాయలు పింఛన్ అందిస్తున్నారు. వాలంటరీలు లేకుండా ఎలా పంచుతారని వైసిపి విమర్శించింది. కానీ అందుబాటులో ఉన్న అధికారులతో ఒక రోజుల్లోనే ప్రభుత్వం సమర్థవంతంగా పింఛన్లు పంపిణీ చేస్తుంది. వైసిపి హయంలో వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం మొదటి నెలలోనే పింఛన్లు పెంచి 64 లక్షల మందికి అందిస్తోంది. నవరత్నాల పేరుతో ఇచ్చిన హామీలను జగన్ రెడ్డి అమలు చేయలేదు. మద్యపాన నిషేధం ,జల యజ్ఞం కింద ప్రాజెక్టుల పూర్తి ,పేదలందరికీ ఇల్లు ,ఆరోగ్యశ్రీ కింద అన్ని రకాల వైద్యం, పిజి వరకు ప్రతి ఒక్కరికి విద్య అంటూ ఇచ్చిన హామీలు ఏమి అమలు చేయక వంచించారని బ్రాహ్మణ కొట్టుకూరు తెలుగుదేశం నాయకులు బిజ్జుల శ్రీకాంత్ రెడ్డి, మిట్టీ సురేష్ మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాల అమలు చూసి వైసిపి నాయకులు ఓర్చుకోలేక ఆత్మహుతి చేసుకునే స్థాయికి దిగజారుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోంది ఈ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు వైసిపి నాయకులు అసూయతో రప్పా రప్పా కుట్రలు చేస్తున్నారు. సంపద సృష్టించడం ద్వారా సంక్షేమాన్ని రెట్టింపు స్థాయిలో అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాల భవిష్యత్తుకు ప్రభుత్వము బంగారు బాటలు వేస్తోంది. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం వినూత్నమైన సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ నవ్యాంధ్రప్రదేశ్ ను సంక్షేమ ఆంధ్రప్రదేశ్ గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తున్నారని టిడిపి నాయకులు బిజ్జుల శ్రీకాంత్ రెడ్డి మిట్టీ సురేష్ కూటమి ప్రభుత్వంపై వ్యక్తం చేస్తున్నారు.




# 25 సంవత్సరాలుగా సమాజ సేవకు, మరియు ప్రజా సమస్యలపై 18 ఏళ్లపాటు రాజీలేని పోరాటాం

ఉదయం న్యూస్ వనపర్తి.

ఈ రోజు 16 /8/2025 నాడు గ్లోబల్ ఆక్రిడేషన్ కౌన్సిల్, పాండి యూనివర్సిటీ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్..నేషనల్ పీస్ యూనివర్సిటీ వారిచే అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కి పాండిచ్చేరిలో గౌరవ డాక్టరేట్ ప్రధానం. 25 సంవత్సరాలుగా సమాజ సేవకు, మరియు ప్రజా సమస్యలపై 18 ఏళ్లపాటు రాజీలేని పోరాటానికి గుర్తింపుగా ఈ గౌరవంగత 18 ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతూ, సామాజిక సేవలో విశేషంగా పేరు తెచ్చుకున్న వనపర్తి మాజీ కౌన్సిలర్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. 16 తేదీ శనివారం మధ్యానం పాండిచ్చేరి రాష్ట్రంలో గ్లోబల్ ఆక్రిడేషన్ కౌన్సిల్, పాండి యూనివర్సిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో %ఖఅఙవ఻ చీఫ్ఆశీఅ ×ాా ఖ జీ% యూనివర్సిటీ ప్రతినిధులు ఈ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారుదేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేయగా, తెలంగాణ రాష్ట్రం నుంచి సామాజిక సేవ బి ప్రజల శ్రేయస్సు విభాగంలో సతీష్ యాదవ్ ను ఎంపికచేసారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నేను చేస్తున్న సేవా కార్యక్రమాలను గమనించి, నా సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ ఇవ్వటం గర్వంగా ఉందని, ఈ రోజు కృష్ణాష్టమి రోజున అందుకోవడం నా అదృష్టం అని అలాగే ఇది నాకు మరింత బాధ్యతను పెంచిందనీ సతీష్ యాదవ్ తెలిపారు. నాకు లభించిన గౌరవానికి దోహదపడిన వనపర్తి పట్టణ, జిల్లా ప్రజానీకానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఇది రాబోవు కాలంలో వనపర్తి జిల్లా ప్రజలకు మరింత సేవ చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ చెక్ లను లబ్ధిదారులకు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే

ఉదయం న్యూస్ వనపర్తి



దేవరకద్ర నియోజకవర్గం : కౌకుంట్ల మండలం. దాసర్ పల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి కి 4 లక్షల 60,000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసి, అనంతరం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మీ చెక్ లను లబ్ధిదారులకు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి (GMR)
ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, నాయకులు, తదితరులు ఎమ్మెల్యే జియంఆర్ ని వారి నివాసంలో కలసి వివిధ సమస్యలపై కలసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా. దేవరకద్ర నియోజకవర్గం.

# మనకు భగవంతుడికి ఉన్న సనాతనమైన బంధాన్ని గుర్తు చేస్తుంది

ఉదయం న్యూస్ :



శ్రావణమాసం కొనసాగుతుంది. సగం పైన అయిపోయింది అయితే శ్రావణమాసం కృష్ణపక్షంలో అత్యంత ప్రాముఖ్యత రోజు ఉందని పురాణా ద్వారా చెబుతున్నాయి. ఎనిమిదో నెల.. ఎనిమిదో రోజు సాక్షాత్తు విష్ణుమూర్తి ఎనిమిదవ అవతారంగా.. శ్రీకృష్ణ భగవానుడికి జన్మించిన రోజు. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఆగస్టు 16 న జరుపుకుంటున్నాం. శ్రీకృష్ణాజన్మాష్టమి గురించి .. ఆయన పుట్టుక ఆవస్యకత.. ఎలా పుట్టాడు.. విష్ణుమూర్తే కృష్ణావతారంగా భూమ్మీదకు ఎందుకు రావలసి వచ్చిందో ఈ స్టోరీలో తెలుసుకుందాం. . .ఎనిమిదో నెల (శ్రావణ మాసం) ఎనిమిదో (అష్టమి) రోజు విష్ణుమూర్తే స్వయంగా కన్నయ్యగా పుట్టాడు. గోకులంలో గోపాలుడిగా అల్లరి చేసి మురిపించాడు. వెన్నతో పాటు. గోపికల మనసునూ దొంగిలించాడు. రాధా కృష్ణుడిగా అసలు సిసలు ప్రేమ ఎలా ఉంటుందో నిరూపించాడు. మనిషి ధర్మంగా ఎలా జీవించాలో... గీతలో జ్ఞానోదయం కలిగించాడు. ఇన్ని లీలలు ఒక్కడిలో ఉన్నాయి. కాబట్టే..ఒక అష్టమి ఆయన పేరు పెట్టుకుంది. అందుకే నల్లనయ్యను 'యూనివర్సల్ ఫ్రెండ్' అని కూడా అంటారు. అందుకే, ఈ బేబీ కృష్ణుడికి యుగయుగాలుగా పుట్టిన రోజు పండుగ జరుపుతున్నారు. ఈ ఏడాది ఆగస్టు 16న జరుపుకుంటున్నాము. ఇంట్లో తమ పిల్లల్ని ముస్తాబు చేసి.. వాళ్లలో బాలకృష్ణుడిని చూసుకుంటున్నారు. ముగ్గులు వేసి.. వెన్న తినిపించి ఆ అల్లరికి స్వాగతం చెప్తారు. కృష్ణుడు కారణజన్ముడు. పాపాలతో పండిపో యిన కంసుడ్ని చంపడానికి శ్రీమహావి ష్ణువే కృష్ణుడిగా జన్మించాడు. పూర్వం మధుర సామ్రాజ్యానికి ఉగ్రసేన అనే రాజు ఉండేవాడు. అతని కొడుకే కంసుడు ఆయనే మధురకు యువరాజు కంసుడు కరుణ, జాలి లేని కఠినాత్ము డు. అతని క్రూరత్వం చూసి మధురలో అంతా భయపడేవారు. ఈ భూమ్మీద కంసుడు ప్రేమించే ఏకైక వ్యక్తి ఒకరున్నారు. ఆమె అతని చెల్లెలు దేవకి! ఆమె కంసుడిలా కాదు. భక్తి.. ప్రేమ లెక్కువ. కొన్నాళ్లకు వసుదేవుడికి, దేవకికి అంగరంగ వైభవంగా పెళ్లి చేశారు. స్వయంగా కంసుడే ఆ కొత్త జంటను అత్తగారింటికి తీసుకొని గుర్రపు బండిలో బయలు దేరుతాడు. అయితే దారి మధ్యలో అకస్మాత్తుగా గాలిదుమారం లేస్తుంది. వెంటనే ఓ కంసా.. ఎందుకంత సంతోషంగా ఉన్నావు? నీ ప్రియమైన చెల్లెలు ఒక కొడుకుకి జన్మబోతోంది. ఆమె ఎనిమిదో కుమారుడే నిన్నునాశనం చేస్తాడు. జాగ్రత్త! అని ఆకాశవాణి వినిపిస్తుంది. అది వినగానే కంసుడి కోపం కట్టలు తెంచుకుంటుంది.'నిన్నిప్పుడే చంపేస్తా ఇక నీ ఎనిమిదో కొడుకు ఎలా పుడతాడో చూస్తా" అని దేవకి మెడపై కత్తి పెడతాను. 'కంసా... నువ్వు ఏం. చేస్తున్నావో తెలుసా? పెళ్లి రోజే నీ చెల్లిని చంపడం న్యాయం కాదు. మాకు పుట్టిన ప్రతీ బిడ్డను నీకే అప్పగిస్తాను. నీకు మాటిస్తున్నా. నన్ను నమ్మి దేవకిని క్షమించు' అనడుగుతాడు వసుదేవుడు. దానికి సరేనంటాడు కంసుడు తర్వాత వసుదేవు డిని... . దేవకిని మధురకు తీసుకొచ్చి జైల్లో బంధిస్తా డు. దేవకి కొడుకుకి జన్మనిచ్చిందని తెలియగానే... వెంటనే వెళ్లి దేవకి దగ్గర పిల్లాడిని నేలకు కొట్టి చంపేస్తాడు కంసుడు. అలాగే, విరుసుగా మరో ఐదుగుర్ని పుట్టగానే చంపేస్తాడు. ఏడో సారి గర్భం దాల్చినప్పుడు మాత్రం ఒక మెరుపు లాంటి అద్భుత శక్తి వచ్చి ఆ గర్భంలో ఉన్న శిశువుని తీసుకెళ్లి గోకులంలో ఉన్న వసుదేవుడి మరో భార్య రోహిణి గర్భంలో పడేస్తుంది. తర్వాత అతనే బలరాముడిగా పుడతాడు. అందుకే దేవకి ఏడో కొడుకు ప్రాణం లేకుండా పుడతాడు..లిఎనిమిదో పుత్రుడులిఎనిమిదో నెల శ్రావణ మాసంలో ఎనిమిదో రోజు. ఆరోజు భయంకరమైన ఉరుములు మెరుపులతో మధురలో వర్షం కురుస్తుంది. అకస్మాత్తుగా ఆ జైలు గదిలో విష్ణుమూర్తి ప్రత్యక్షమవుతాడు 'మీ కోరిక నెరవేరుతుంది. నేను మీకుమారుడిగా పుడుతున్నాను. వాసుదేవా! ఈ పిల్లాడ్ని తీసుకొని గోకులంలో నందగోపాలుడి ఇంట్లో వదులు' అని మాయమవుతాడు. ఆరోజు అర్థరాత్రి దేవకినల్లనయ్య కృష్ణుడికి జన్మనిస్తుంది. పిల్లాడు పుట్టగానే కాపలా కాస్తున్న భటులంతా మూర్చపోతారు. అప్పుడు వసుదేవుడు ఆ పిల్లాడ్ని గంపలో పెట్టు కుని యమున నదీ తీరానికి చేరుకుంటాడు. నది అతనికి దారినిస్తుంది. వసుదేవుడు నంద గోపాలుడి ఇంటికి వెళ్లేసరికి యశోద ఒక ఆడ పిల్లకు జన్మనిచ్చే ఉంటుంది.

# మండల కేంద్రంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



## త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.

తుగ్గలి:ఉదయం న్యూస్:

మండల కేంద్రమైన తుగ్గలిలోని రామాలయం వీధి నందు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా మొదటి రోజైన శనివారం రోజున ఉదయాన్నే పూజా మండపంలో శ్రీకృష్ణుని ప్రతిమలకు పూలతో చక్కగా అలంకరించి భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలను నిర్వహించారు. అనంతరం భగవద్గీతను పఠనం చేస్తూ విలువైన సందేశాలను వారు భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ఆదివారం రోజున మధ్యాహ్నం రెండు గంటల నుండి శ్రీకృష్ణుని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనార్థం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ శ్రీకృష్ణుని ప్రతిమను ఊరేగింపును నిర్వహిస్తున్నట్లు ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలియజేశారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందాలని ప్రబోధా సేవా సమితి సభ్యులు తెలియజేశారు. మండల పరిధిలోని జొన్నగిరి తదితర గ్రామాలలో ప్రబోధ సేవా సమితి సభ్యులు ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తపేట మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల నందు నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పుప్పాల ఏసు రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుకుంటూ ప్రజలందరూ దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణవేణి వారు మాట్లాడుతూ మన భారతదేశ చరిత్రలో అత్యంత ప్రాధాన్యమైన రోజు అన్నారు. 1947 ఆగస్టు 15న, దశాబ్దాల పాటు సాగిన బ్రిటిష్ వలస పాలన నుంచి మన దేశం విముక్తి పొందిందని ఈ రోజు మనకు కేవలం ఆనంద దినమే కాదు, అది స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకునే రోజు కూడా మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, రాణి లక్ష్మీబాయి వంటి మహనీయుల
త్యాగమే మనకు ఈ స్వేచ్ఛను అందించింది తెలిపారు. 1947లో మొదలైన స్వతంత్ర భారత ప్రయాణం ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా నిలిచింది. మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన ప్రజాస్వామ్య సూత్రాలు, సమాన హక్కులు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ %-% ఇవన్నీ మన దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని వివరించారు. తరువాత చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం జాతీయ గీతం ఆలాపించబడింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవలు

ఉదయం న్యూస్ వనపర్తి.

ఉపాధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవలు, ఆశయాలు నేటి సమాజానికే స్ఫూర్తి అని తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ కొనియాడారు.

కీ. శే .కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి శుభాకాంక్షలనుతెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ శనివారం తెలిపారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి స్వాతంత్ర సమరయోధులు, హైదరాబాద్ నగర మొదటి మేయర్ , రచయిత జర్నలిస్టు, ఆర్కిటెక్ట్, బహుజన సంఘాల నిర్మాత కీర్తిశేషులు కొరివి కృష్ణస్వామి జయంతి 16-08-2025 శనివారం ఉత్సవాలను కృష్ణాష్టమి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని .తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ కోరారు ముదిరాజుల సంక్షేమమే కాకుండా అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆనాడే బీజం వేసినమహోన్నతమైన వ్యక్తి కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ అనికొనియాడారు ప్రస్తుత,హైదరాబాద్ కు ఏనాడో "నక్ష"ను




అందించిన కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ ఏనాడు కూడా తన కుటుంబం గురించి గానీ తన గొప్పతనం గురించి గానీ ఆలోచించకుండా జీవితాంతం ముదిరాజ్ జాతితో పాటు బహుజనుల అభివృద్ధి లక్ష్యంగా పని చేసిన గొప్ప వ్యక్తి అనిప్రభుత్వ ముదిరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ కొనియాడారు. ఆయన జయంతి ని ముదిరాజులే కాకుండా ఇతర సామాజిక వర్గాల వారు కూడా ఘనంగాజరపాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ తొలి మేయర్ గా పదవిని చేపట్టి నాడే..

.మనుషులను,కూర్చోబెట్టుకొని మోసుకు వెళ్లే రిక్షాబళ్లను నిషేధించిన వ్యక్తి కృష్ణ స్వామి ముదిరాజ్ అని వివరించారు. ఆయన''జయంతిని''జరువుకోవడవే కాకుండా ఆయన చేసిన కృషిని, విశిష్టతను నేటితరం వారికి వివరించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్,వివిధ సంఘాల నేతలు పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ముదిరాజ్ సామాజిక వర్గం ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతున్న తరుణంలో ఆయన ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవలను మరింత విస్తృత పరిచేందుకు జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో నేటి రాజకీయపరిస్థితుల్లో నాటి కృష్ణస్వామి అనుభవాలను జోడించి,ముందుకు సాగాల్సిన అవసరం బహుజన సామాజిక వర్గాల పై ఉందని డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు.

సంఘాలు వేరైనా నాయకులు ఎవరైనా జాతి గర్వించదగ్గ నాయకుడు కృష్ణస్వామి ముదిరాజ్ అనె సత్యాన్ని గ్రహించి అందరూసంఘాల కతీతంగా రాజకీయాల కతీతంగా కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహించినిర్వహించాలని డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

అదే విధంగా హైదరాబాద్ "ప్లాను"ను తయారు చేసి ఆనాడేఅందించిన విద్యావేత్త అని వివరించారు. కృష్ణస్వామీ ముదిరాజ్,విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించడం తో పాటు కొరివి కృష్ణస్వామి జయంతి వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ ఈ విషయంలో ఇప్పటికే ముఖ్యమంత్రికి సైతం విన్నవించడం జరిగిందని ముదిరాజ్ మహాసభ నేతలు గుర్తు చేశారు. రాష్ట్రంలోని హైద్రాబాద్ విశ్వవిద్యాలయానికి కీర్తిశేషులు కొరివి కృష్ణ స్వామి పేరును పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాతి మొత్తం కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి జాతి ఐక్యతకు తోడ్పాటున అందిస్తారని ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అందరికీ విజ్ఞప్తి చేశారు. పిలిస్తేకాదు తెలిస్తేనే రావాలన్న సోయితో.. జై ముదిరాజ్ నినాదంతో విజయవంతం చేయాలని కోరారు.. సికింద్రాబాద్ లోని జూబ్లీ బస్టాండ్ కు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ పేరును పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నూతంగి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోండా ఉమ, దారపనేని

ఉదయం, కనిగిరి - ప్రతినిధి



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ వాస్తవ్యులు నూతంగి వెంకట నరసింహారావు శ్రీమతి లక్ష్మి కుమారులు నందన్ చౌదరి, నిఖిల్ చౌదరి నూతనంగా నిర్మించిన గృహంలో గృహప్రవేశం చేసి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ వ్రతం లో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతంగి వెంకట నరసింహారావు కుటుంబ సభ్యులను అక్షింతలతో ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకట నారాయణ దంపతులు, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు అండ్ బ్రదర్స్, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, దారపనేని చిన చెన్నయ్య, తిరివీధి కేశవరావు, హరికృష్ణ, గుర్రం రామసుబ్బారావు, దేవరపు మాల్యాద్రి, గోగినేని వెంకటేశ్వర్లు, మిరియం సుబ్బరాయుడు అండ్ బ్రదర్స్, చెనికల మహేష్ అండ్ బ్రదర్స్, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్ నూతంగి వారి కుటుంబ సభ్యులు, దేవరపు వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, తిరి వీధి వారి కుటుంబ సభ్యులు,గడుపూటి వారి కుటుంబ సభ్యులు, గడ్డం వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని నూతంగి నరసింహారావు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి, చెరువులను మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దారు



ఉదయం న్యూస్ వనపర్తి.

వనపర్తి జిల్లా కేంద్రంలోని 20వార్డు లో కాశింనగర్ రోడ్డు మార్గంలో ఉన్న నిరూపయోగంగా ఉన్న బోర్ కు కొత్త స్టార్టర్ అమర్చి అందుబాటులోకి తీసుకొచ్చిన వనపర్తి BRS సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి.ఈ సందర్భంగా 20వార్డు ప్రజల కోరిక మేరకు కొత్త సీసీ రోడ్డులు కారణంగా మూడు నెలలుగా నిరూపయోగంగా ఉండడంతో నీటి అవసరాల కోసం బోరు కి ఆటోమేటిక్ స్టార్టర్ ఏర్పాటు చేసి ఉపయోగంలోకి తీసుకరావడం జరిగింది.ఇప్పుడు వనపర్తి వార్డులలో జరుగుతున్న పనులు అన్ని గత BRS కెసిఆర్ సర్కారు హయాంలో SNR కృషి మేరకు 'TUFIDC%" ద్వారా KTR మంజూరు చేసిన నిధుల పనులు...సెప్టెంబర్ 22, 2023లో TUFIDC ద్వారా వనపర్తి మున్సిపాలిటీ కి 50 కోట్లు మంజూరు అయినా G.O వివరాలు కూడా ఉన్నాయ్.వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రధాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి రోడ్ల విస్తరణ చేయించి, వనపర్తి వార్డులలో అనేక మౌలిక సదుపాయలు పార్కుల అభివృద్ధి, చెరువులను మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దారు గతంలో **SNR** సెప్టెంబర్ 2023 లో మంజూరు చేసిన నిధులు అందులో భాగంగానే నేడు వనపర్తి లో జరుగుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ అభివృద్ధి పనులు.ఈ సందర్భంగా 20వార్డు సభ్యులు వి చంద్రశేఖర్, గణేష్ యాదవ్, పిక్కిలి బాలరాజు, జరిగే రమేష్, బన్నీ నాయుడు, జనీగే రమేష్, బాలరాజు వి, ఎల్జెర్ల రాజు మరియు ముఖ్యులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం బద్వేల్ లో "శ్రీ శక్తి" పథకానికి శ్రీకారం

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పచ్చ జెండా ఊపి ప్రారంభించిన - మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి, కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

బద్వేలు ఉదయం ప్రతినిధి



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అత్యంత ప్రాధాన్యం ఉన్న మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య తరుణం రానే వచ్చిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. వారు మాట్లాడుతూ పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ తో సహా ఈ పథకం వర్తించనుందని, ఆర్టీసీకి చెందిన మొత్తం బస్సుల్లో 74% శాతం రాష్ట్ర వ్యాప్తంగా 8,458 బస్సుల్లో మహిళలు, యువతులు, థర్డ్ జెండర్లు ఏదో ఒక గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్ తో ఉచితబస్సు ప్రయాణం వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని వారు సూచించారు.ఈ చారిత్రక నిర్ణయంతో రాష్ట్రంలోని 2.622కోట్ల మంది మహిళలకు ప్రయోజనం చేకూరనుందని, శ్రీ శక్తి పథకంతో ఏడాదికి 1.942కోట్లు ఆర్థిక భారం ప్రభుత్వంపై పడనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేసి మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి పరిచయం చేశారన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగానికి చేరుకున్న పలువురు మహిళలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్థిక పరిస్థితులను అధిగమిస్తూ చాకచక్యంతో చాణిక్యుడులా ఆదాయం సృష్టించి సూపర్ సిక్స్ పథకాలలో

భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో చంద్రమోహన్ రాజు, ఆర్టీసీ డిఎం నిరంజన్,బిజెపి అభ్యర్థి బొజ్జ రోషన్న కూటమి నాయకులు పలువురు పాల్గొన్నారు

# ఆధార్? మాదిరిగా భూములకు 'భూధార్' ప్రతి కమతానికీ ప్రత్యేక సంఖ్య?!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



భూముల సమగ్ర వివరాలు అందుబాటులోకిరిజిస్ట్రేషన్ మ్యుటేషన్‌కు సర్వే తప్పనిసరి చేస్తూ భూభారతి చట్టంలో సెక్షన్లు ఏర్పాటు.ఒక వ్యక్తి ఆధార్ నంబర్?తో వారి వయసు, చిరునామా, సిమ్‌కార్డులు, ఆదాయ వివరాలన్నీ తెలుసుకోవచ్చు. అదే విధంగా సర్వే, ఉప సర్వే నంబర్లు, మ్యాప్, సరిహద్దులు, బీమా, నేల రకం, విస్తీర్ణం, ఎలా సంక్రమించింది, లింక్ డాక్యుమెంట్లు, బ్యాంకు రుణాలు, మార్టిగేజ్ తదితర మొదలైన భూమి గురించి సమగ్ర సమాచారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే, భూధార్?ను అమలు చేయనుంది. వీలైనంత త్వరగా దీన్ని అమల్లోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెవెన్యూ శాఖను ఇటీవల ఆదేశించారు.ఈ భూధార్? అమలులోకి వస్తే భూ ఆక్రమణలు, నకిలీ పత్రాల సృష్టికి అడ్డుకట్ట పడనుందని ప్రభుత్వం భావిస్తోంది. భూధార్ జారీ చేయాలంటే ప్రతి భూమిని సర్వే చేయాల్సి ఉంటుంది. భూమి సరిహద్దులను అక్షాంశాలు, రేఖాంశాలతో గుర్తించి భూధార్‌లో నమోదు చేస్తారు. దీన్ని రెండు పద్ధతుల్లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్వే పూర్తికాక ముందు తాత్కాలిక, పూర్తయ్యాక శాశ్వత భూధార్? అని రెండు భూధార్లు జారీ చేయనుంది.ప్రతి రిజిస్ట్రేషన్-మ్యుటేషన్?కు సర్వే తప్పనిసరి చేస్తూ భూ చట్టంలో సెక్షన్లు చేశారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలానికి కనీసం 43 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను ప్రభుత్వం నియమిస్తోంది. ప్రస్తుతం 7,000 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు.

# దసరా మహోత్సవాల ఏర్పాట్లకై సమీక్షా సమావేశం

**సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2 వరకు దసరా మహోత్సవాలు**

**ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు వాహనసేవలు**

**అమ్మవారికి నవదుర్గా అలంకరణలు**

**విజయదశమిరోజున శమీపూజ, ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవం**

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు**

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం





సెప్టెంబరు 22వ తేదీ నుంచి అక్టోబరు 2 తేదీ వరకు దసరా మహోత్సవాలు జరుగనున్నాయి.ఈ మహోత్సవ నిర్వహణకు సంబంధించి చేయాల్సిన ఆయా ఏర్పాట్లను గురించి చర్చించేందుకు శనివారం రోజు 16.08.2025 కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సన్నాహక సమావేశం నిర్వహి ంచారు.ఈ సమావేశంలో ఉభయదే వాలయాల ప్రధానార్చకులు, అధ్యాపక, వేదపండితులు, డిప్యూటీ కార్యనిర్వహ ణాధికారిణి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, శాఖాధి పతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది.ఈ సమావేశములో ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిపించాల్సిన ఆయా కైంకర్యాలు, శ్రీస్వామిఅమ్మవార్లకు వాహనసేవలు, శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తికి నవదుర్గ అలంకరణలు, నిజరూపాలంకరణ, రాజరాజేశ్వరి అలంకరణ, విజయదశమిరోజున శమీపూజ, తెప్పోత్సవం, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, దర్శనం ఏర్పాట్లు, భక్తులకు అన్నప్రసాదవితరణ, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు మొదలైన అంశాలను కూలంకుషంగా చర్చించబడ్డాయి.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని విభాగాలు కూడా పరస్పర సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టడంలో అన్ని విభాగాలు కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు.ఉత్సవరోజులలో శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరిపించాలని వైదిక సిబ్బందికి సూచించారు. అదేవిధంగా వైదిక కార్యక్రమాల నిర్వహణలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని కూడా ఆదేశించారు.ఉత్సవాల నిర్వహణలో భాగంగా సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించాలని పరిపాలనా విభాగాన్ని ఆదేశించారు.భక్తులు ఆయా ఉత్సవ విశేషాలను వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డి స్క్రీన్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా తగిన విధంగా విద్యుద్దీపాలంకరణ చేయాలని ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు.అలాగే సంప్రదాయపద్ధతిలో ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు.రద్దీరోజులలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మరియు వాహనాల పార్కింగు సంబంధించి తగు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని భద్రతావిభాగాన్ని ఆదేశించారు. ఈ విషయములో స్థానిక పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలను పొందాలని కూడా సూచించారు.ఉత్సవాలలో భక్తులు రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉందని చెబుతూ, పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజా శౌచాలయాలను ఎప్పటికప్పుడు శుభ్రపరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కూడా కార్యనిర్వహణాధికారి వారు ఆదేశించడం జరిగింది.భక్తులరద్దీకనుగుణంగా మధ్యాహ్నవేళలో అన్నప్రసాదాల వితరణకు (అన్నదానానికి), రాత్రివేళలో అల్పాహారానికి తగు ఏర్పాట్లు చేయాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు.అదేవిధంగా క్యూకాంప్లెక్స్లో దర్శనాలకు వేచివుండే భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారాలను అందజేస్తుండాలని అన్నప్రసాదవితరణ మరియు క్యూకాంప్లెక్స్ విభాగాలను ఆదేశించారు.ఉత్సవాలలో ఆయా ఉత్సవాల విశేషాలు భక్తులకు తెలిసేవిధంగా ఆయా ప్రదేశాలలో తగినన్ని సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ మరియు శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రసార మాధ్యమాలలో తగు ప్రచారాన్ని కూడా కల్పించాలన్నారు.ఉత్సవాల విశేషాలను భక్తులకు తెలిసేవిధంగా ముందుగానే తగు ప్రచారం కల్పించాలన్నారు.సామాజిక మాధ్యమాలలో కూడా ఉత్సవాల సంబంధి విశేషాలను భక్తులకు తెలియజేస్తుండాలని ప్రచారవిభాగాన్ని ఆదేశించారు.ఉత్సవాల సమయంలో నిత్యకళావేదికపై ప్రవచనాలు, హరికథ, వాయిద్యసంగీతం, సంప్రదాయ నృత్యం, మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల అధికారిని ఆదేశించారు.అదేవిధంగా శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో నాదస్వరంతోపాటు కోలాటం, చెక్కభజన, నందికోలుసేవ, డోలువాయిద్యాలు మొదలైన జానపద కళారూపాల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేయాలని కూడా ప్రజాసంబంధాల విభాగాన్ని ఆదేశించారు.

# బాలకృష్ణులతో బాల అకాడమీ,

నంద్యాలఉతేజిత దినపత్రిక.




నంద్యాల పట్టణంలోని బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని విద్యార్థుల చేత శ్రీకృష్ణ వేషధారణ వేయించి ద్వారకను తలపించేలా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ రవీంద్రనాథ్ గారు మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీ లత గారు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రవీంద్రనాథ్ సార్ గారు మరియు మాధవీ లత గారు మాట్లాడుతూ...శ్రీ శోభకృతు సంవత్సర దక్షిణాయన శ్రావణ బహుళాష్టమి కృత్తిక నక్షత్రం నాలుగో పాదం బుధవారం నాడు అర్ధరాత్రి యదువంశంలో దేవకి వసుదేవుల పుత్రునిగా శ్రీకృష్ణుడు జన్మించాడు. బాలకృష్ణుడు దిన దిన ప్రవర్ధ మానమగుచు తన లీలా వినోదులచే బాల్యం నుండి అడుగడుగునా భక్తులకు జ్ఞానోపదేశం చేస్తూ వచ్చినాడు. ఈ బాలకృష్ణుడు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగలిస్తూ వెన్నదొంగగా ముద్ర వేసుకున్నాడు.అలా వెన్నముద్దల దొంగతనంలో కూడా మానవులకు అందని దేవరహస్యం ఉంది. వెన్న జ్ఞానానికి సంకేతంగా చెబుతారు. పెరుగును మదించగా మదించగా కానీ వెన్న లభ్యం కాదు కదా! అట్టి తెల్లని వెన్నను తాను తింటూ ఆ అజ్ఞానం అనే నల్లటి కుండను బద్దలు కొట్టి మానవులలో జ్ఞానజ్యోతిని వెలిగించడమే కృష్ణ సందేశంగా భావించాలి అని చెప్పారు.

అలాగే చిన్నారి చేష్టలలో మరో సందేశాన్ని చెప్తారు. గోపికలు కుండలలో ఇండ్లకు నీళ్లను యమునా నదిలో నుండి తీసుకుని వెళుతూ ఉంటే రాలని విసి చిల్లుపెట్టేవాడట. అలా ఆ కుండ మానవ శరీరము అనుకుంటే ఆ కుండలోని నీరు అహంకారం. ఆ అహంకారం కారిపోతేనే గాని జీవికి ముక్తి లభించదని ఇలా వారి లీలలలోని ఆంతర్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఒక చిన్నతనం నుండి అనేక మంది రాక్షసులను సంహరిస్తూ దుష్ట శిష్ట రక్షణ కావిస్తూ కురుపాండవ సంగ్రామంలో అర్జునునకు రథసారధి అయ్యి అర్జునునిలో ఏర్పడిన అజ్ఞానాంధకారాన్ని తొలగించుటకు విశ్వరూపాన్ని చూపించి గీతను బోధించి తద్వారా మానవాళికి జ్ఞానామృతాన్ని ప్రసాదించాడు. కృష్ణ తత్వాన్ని కొనయాడి చెప్పుటకు వెయ్యి తలలు కలిగిన ఆదిశేషులకే సాధ్యం కాదని విద్యార్థులకు వివరించారు.

# ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శాఖ మంత్రి అడ్రస్ లేడా.?

అల్లూరి సీతారామరాజు జిల్లా, ఉదయం న్యూస్




వైద్య శాఖలో సమస్యలను పట్టించుకోని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గిరిజన ప్రాంతాల్లో తిష్ట వేసిన సమస్యలు.

కనిపించని రోడ్డు, అంబులెన్స్ , "బిజీ బిజీ" పర్యటనల్లో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,

మాకు ఓట్లు ఉండవు కాబట్టే మమ్మల్ని పట్టించుకోరు అంటు గిరిజనలు కన్నీటి ఆవేధన.

కనీసం మీరు అయిన పట్టించుకోండి అంటు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి వేడుకుంటున్న గిరిజన సంఘాలు.పడకేసిన ప్రశ్నించే తత్వం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో, సోషియల్ మీడియాలో వైరల్ అవుతున్న దృశ్యాలు.అల్లూరి జిల్లాలో కళ్లు చెమర్చే ఘటనజ్వరంతో బాధపడుతున్న కన్నకూతురును వర్షంలో కాలినడకన ఆస్పత్రికి మోసుకెళ్తున్న తండ్రి.జోరువానలో 4 కిలోమీటర్లు నడుచుకుంటూ తన బిడ్డను ఆస్పత్రిలో చేర్చిన తండ్రి, నరకయాతన చూసాను అంటు కన్నీటి ఆవేధన.

ఆ తండ్రి బాధ కనిపించడం లేదా అంటు సోషియల్ మీడియాలో ప్రశ్నిస్తున్న నెటిజన్స్.

# మాజీ ఎమ్మెల్యే రాచమల్లుపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ప్రొద్దుటూరు మాజీ టిడిపి ఇంచార్జి డా.జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ...

**ప్రొద్దుటూరు( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ముగిసిపోయిన రాజకీయ నేత అని ప్రొద్దుటూరు మాజీ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూరొయ్యకు ఎన్ని మీసాలున్నా ఏం లాభం మీసాలు తిప్పే రాచమల్లు...కూడా అంతే అనిప్రొద్దుటూరులో చెల్లని రూపాయి పులివెందులలో చెల్లు తుందా... అని వ్యంగంగా అన్నారు.పులివెందుల జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా వైసీపీకి పోలీసులకు యుద్ధమన్నారు కదా!తర్వాత ఈవీఎంలా బ్యాలెట్ పేపర్ లా అంటే బ్యాలెట్ పేపర్లు అయితే మేము 3000 ఓట్లతోగెలుస్తామన్నావు...ఇప్పుడేమైంది.. ఆలోచన చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం గురించి , జాతిపిత మహాత్మా గాంధీ గురించి మాట్లాడే అర్హత రాచమల్లుకు లేదన్నారు. మున్సిపల్ ఎన్నికలు వచ్చినప్పుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల అందరి ఇళ్ల వద్ద పోలీసుల ను పెట్టింది ఎవరు రాచమల్లు... కాదా అని ఆయన ప్రశ్నించారు?175 సీట్లల్లో రాష్ట్రంలో వైసీపీకి వచ్చింది 11 సీట్లు అదే పర్సంటేజీ ఇప్పుడు జడ్పిటిసి ఎన్నికలలో కూడా వచ్చాయి రాచమల్లు... తెలియదా అని ప్రశ్నించారు.
పోలీస్ అధికారులకు పోస్టింగ్ ఇస్తామని లక్షల లక్షల తీసుకుంది మరిచిపోయావా రాచమల్లు.. సూటిగా ప్రశ్నించారు.తనను అరెస్టు చేసినప్పుడు సీఐ ఇబ్రహీం కు అర్ధరాత్రి 2:50 గంటల నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేశావో మర్చిపోయావా... రాచమల్లు అంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు వేశారు.మా టిడిపి నేత బీటెక్ రవిని అక్రమంగా అరెస్టు చేసి దారుణంగా కొట్టి జైలుకు తీసుకొచ్చారే మర్చిపోయారా... అంటూ ప్రశ్నించారు.అంగళ్ళ వద్ద జరిగిన ఘర్షణ విషయంలో అక్కడ లేని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డిని అరెస్టు చేయించాలని చూశారు... అది నిజం కాదా అన్నారు.ప్రొద్దుటూరులో పోలీసులను అడ్డం పెట్టుకుని నువ్వు చేసిన దందా ప్రజలందరికీ తెలుసు... అని ఆయన అన్నారుపోలీసులకు పోస్ట్ మెన్ ఉద్యోగాలు ఇస్తానని రాచమల్లు మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన రాచమల్లు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేష్ గురించి అనవసరమైన మాటలు మాట్లాడితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయి రాచమల్లు కబడ్దార్ హెచ్చరించారు.రాజకీయాల్లో సమాధి కాబడిన రాచమల్లు, నువ్వు మీసాలు తిప్పుతూ అల్లరి చేస్తుంటే ప్రజలు చూసి నవ్వుకుంటున్నారన్నారు.శివాలయం దగ్గరకు చర్చకు రా...? ధైర్యం , దమ్ముంటే , రాజకీయాల్లో నీకు క్యారెక్టర్ ఉంటే రా...? నీ అవినీతిపై, నా అక్రమ అరెస్ట్ పై చర్చిద్దాం...? అని ప్రవీణ్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. నా సవాలు స్వీకరించాలని ఆయన పేర్కొన్నారు.

# ఆన్లైన్లో ఉద్యోగాలపై మోసపోయిన బాధితులని స్వదేశానికి రప్పించండి!

సిఐటియు డిమాండ్!!

**కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

ఆన్లైన్ మోసపూరిత ఉద్యోగాల బారిన పడి మైన్మార్ లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెల్లపుచ్చుతున్న యువకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలని సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.మైన్మార్ లో చిక్కుకున్న యువకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి స్వదేశానికి తీసుకురావాలని యువకుల తల్లిదండ్రులు మూడు నెలల నుంచి కేంద్ర,రాష్ట్ర ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్లి మొరపెట్టుకుంటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపడం లేదని విమర్శించారు. ఆన్లైన్లో, థాయిలాండ్ లో, ఉద్యోగాలు ఉన్నాయని, ఏజెంటు ద్వారా, ఏప్రిల్ 13న ఒక్కొక్కరు 50,000 కట్టి, జీతం 80000 ఉంటుందని,రాజంపేటలో ముగ్గురు యువకులు, ఇతర జిల్లాలో, దేశవ్యాప్తంగా, 200 మంది పైగా మోసపోయారన్నారు. అక్కడ వారుచిత్రహింసలు పెడుతున్నారని, ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై, తల్లిదండ్రులు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్య,ఐటీ శాఖ మంత్రి, నారా లోకేష్, విదేశాంగ మంత్రులను విజయవాడ,ఢిల్లీకి వెళ్లి కలిసిన వారు ఆ పనిలోనే ఉన్నాము తీసుకువస్తామని,అక్కడ ప్రభుత్వ పాలన లేదని చెప్తున్నారని వాపోతున్నారు. మైన్మార్ లో యువకులను అమ్ముతున్నారని మమ్మల్ని వారు



చంపేస్తారేమోనని యువకులు భయాందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైన్మార్ లో యువకులు పడుతున్న బాధలు వర్ణణతీతమని ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా మాధ్యమాలలో ప్రత్యక్ష ప్రసారల,వార్తలు ప్రసారం చేసి,ప్రచురించబడిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువకులను తీసుకొచ్చేందుకు చొరవ చూపడం లేదన్నారు .యువకుల ప్రాణాలకు హాని ఉన్నదని మూడు నెలల నుంచి తీవ్ర ఆవేదనతో కాళ్లకు చెప్పులు అరిగిపోయేలా తిరిగి తిరిగి మొరపెట్టుకుంటున్న ఎందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువకులను తీసుకొచ్చేందుకు ఎంబసీ అధికారులను, రిస్కీ టీంను పంప మని ఒత్తిడి చేయడంలేదని, వాళ్లకు ప్రాణాపాయస్థితి కలిగిన తరువాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రిస్కీ టీంను పంపిన ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైట్ పాస్పోర్ట్ ఇచ్చి మైన్మార్ పోయేందుకు అనుమతి ఇస్తున్నట్లు, ఒక ధ్రువ పత్రం ఇచ్చే ఏర్పాట్లు కల్పిస్తే మైన్మార్ కు యువకుల తల్లితండ్రులే వెళ్లి పిల్లలను తీసుకొచ్చుకుంటామని కోరుతున్నారు .ఇవ్వలేని పరిస్థితులలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మైన్మార్ లో ఉద్యోగం కోసం వెళ్లి చిక్కుకుని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లబుచ్చుతున్న యువకులను రిస్కీ టీం పంపి స్వదేశానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు

# అంటువ్యాధులు ప్రబలకుండ జాగ్రత్త చర్యలు చేపట్టాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు
జి.శివకుమార్ డిమాండ్

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగ మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో అనేక వార్డుల్లో మురుగునీటి నిల్వదు ఉండటం వలన విష జ్వరాలు అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీ అధికారులు వైద్య సిబ్బంది తగు చర్యలు తీసుకొని అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్త చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు జి శివకుమార్ అధికారులను పత్రికా ముఖంగా కోరారు, శనివారం మైదుకూరు నందు సిపిఎం మైదుకూరు మండల కార్యదర్శి షరీఫ్ తో కలిసి వారు మాట్లాడుతూ మైదుకూరు మున్సిపాలిటీలో ప్రధానంగా ఇందిరమ్మ నగర్ వెంకటసుబ్బయ్య కాలనీ జోసఫ్ పేట శాంతినగర్ అరుంధతి నగర్ వినా విజయరామరాజు కాలనీ సుందరయ్య నగర్ గాంధీనగర్, కాలువకట్ట తదితర కాలనీలో గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మురుగునీరు వర్షపు నీరు నిల్వలు ఉన్నాయని వీటి కారణంగా దోమలు వ్యాప్తి చెంది అనేక అంటూ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశము ఉన్నందున మున్సిపల్ అధికారులు వైద్యాధికారులు తగు చర్యలు తీసుకొని మురికి గుంటలను అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను ప్రత్యేక దృష్టి పెట్టి పరిశుభ్రం చేయాలని జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు, మున్సిపాలిటీలో టౌన్ జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులు లేనందున అదనంగా కార్మికులనుతీసుకొని అపరిశుభ్రత ప్రాంతాలపైన దృష్టి పెట్టి జాగ్రత్తలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఇమామ్, నాయకులు రవి లక్ష్మీదేవి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైల భ్రమరాంబిక కు పది తులాల బంగారు లక్ష్మీకాసుల హారం అందజేసిన నాగేంద్ర దంపతులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైల భ్రమరాంబిక కు కృష్ణాష్టమి సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు వరలక్ష్మి లు శనివారం రోజున శ్రీశైల పుణ్యక్షేత్రం నందు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీనివాసరావు కు పది తులాల బంగారు లక్ష్మీ కాసుల హారాన్ని వారు అందజేశారు.అనంతరం ఆలయ అధికారులు వారికి శ్రీశైల మల్లికార్జున స్వామి,భ్రమరాంబిక దేవి ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం నందు నాగేంద్ర దంపతులకు శ్రీశైలం మల్లికార్జున సమేత భ్రమరాంబిక చిత్రపటాన్ని,స్వామి వార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి నాగేంద్ర దంపతుల బంధుమిత్రులు,ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలు నుండి రిమాండ్ ఖైదీ పరారీ..... అనంతరం అరెస్ట్....

**పొద్దుటూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**





కడప జిల్లా పొద్దుటూరు సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరారీ ఆయన విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది.శనివారం ఉదయం ప్రొద్దుటూరు సబ్ జైలు నుంచి అంతర్రాష్ట్ర దొంగ తప్పించుకున్నట్లు సబ్ జైలు అధికారులే తెలిపారు. ఈ దొంగ పేరుమహమ్మద్ రఫీ చోరీ కేసులో ఈనెల 13 రఫీని అరెస్టు చేసిన రాజుపాలెం పోలీసులు ఆ తర్వాత పొద్దుటూరు సబ్ జైలుకు తరలించారు. దువ్వూరు మండలం జిలేళ్ల చెందిన మహమ్మద్ రఫీని అరెస్ట్ చేశారుఅరెస్ట్ చేసి అనంతరం ప్రొద్దుటూరు సబ్ జైలుకు పోలీసులు తరలించారు.శనివారం ఉదయం సబ్ జైల్ నుంచి పరారైన రిమాండ్ ఖైదీ రఫీ ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నతాధికారులు. తప్పించుకోవడంతో జైలు శాఖ డిఐజి రవికిరణ్ విచారణ చేపట్టారని అందులో అనేక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. జైల శాఖ డిఐజి రవికిరణ్ సిబ్బంది నిర్లక్ష్యం పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి నట్లు తెలిసింది.

# శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ జూనియర్ కళాశాల టైపిస్ట్: ఎస్ షబ్బీర్ అహమ్మద్ కు బెస్ట్: కమాండేషన్ అవార్డు:

కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసులు:

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**







గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల ఎర్రగుంట్ల నందు టైపిస్టుగా పనిచేస్తున్న యస్.షబ్బీర్ అహమ్మద్ కు బెస్ట్ కమాండేషన్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా మన జిల్లా మంత్రి బిసి. జనార్దన్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతుల మీదుగా అవార్డును అందు కున్నారు.వీరు తమ యొక్క వృత్తి పట్ల నిబద్ధత మరియు అంకితభావంతో పనిచేసి నందుకు జిల్లా కలెక్టర్ సేవల ను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు. మా కళాశాల టైపిస్టు ఈ అవార్డును పొంది నందుకు కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసులు, లెక్చరర్స్ బాలచంద్రుడు, బాలరాజు, బాలచింతలయ్య, నాగ కుమారి మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థి నీ,విద్యార్థులు అందరూ అభినందనలు తెలియ జేశారు.

# నేడు ఉపరాష్ట్రపతి ఎన్నిక: అభ్యర్థిపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



ఉపరాష్ట్రపతి ఎన్నిక అభ్యర్థిపై ఉత్కంఠ
ఉపరాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్కడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆదివారం నేడు ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. ఇక ఇప్పుడు కాబోయే ఉపరాష్ట్రపతి ఎవరు అన్న అంశంపైనే విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుత సంఖ్యాబలం ప్రకారం అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్డీఏ కూటమికి చెందిన అభ్యర్థే గెలుపొందే అవకాశాలు ఉన్నందున ఆ కూటమిలో జరుగుతున్న కసరత్తు ఆసక్తికరంగా మారింది.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా వైద్యులకు సన్మానం....





**బ్రహ్మంగారిమఠం (ప్రొద్దుటూరు) ఉదయం ప్రతినిధి**

వైఎస్ఆర్ కడప జిల్లా, ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీకృష్ణాలయం నందు శనివారం ఉదయం ప్రత్యేక పూజలలో పాల్గొని, వేద పండితుల ఆశీర్వచనం పొందిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ గారు.....
అనంతరం ఆలయంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా.... "శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం", ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన యాదవ వైద్యులు డా. సత్య రంగయ్య గారు (రిటైర్డ్), డా. నాగార్జున గారు, మరి కొంతమంది వైద్యుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని.... వైద్యులకు మొమెంటో మరియు తిరుమల శ్రీవారి ప్రసాదాలను బహూకరించి ఘనంగా సత్కరించిన వైఎస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శ్రీ ఆర్. రమేష్ యాదవ్ గారు...శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలలో శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు,ఎమ్మెల్సీ గారి సోదరుడు ఆర్. ప్రసాద్, కల్లూరు ప్రసాద్ రెడ్డి, నీలపాల రాముడు, బ్రహ్మయ్య, శ్రీధర్, నరసింహ, రవి, వంశీ, చంద్ర, ముని తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో ఉన్న మహిళల సబ్ జైలు ను సందర్శించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఈ సబ్ జైలుకు ఏమి కావాలి అని తెలుసుకోగా తాగునీటి సమస్య మరియు రెండు టీవీలు శోభనాగి రెడ్డి గారి ట్రస్ట్ తరపున డొనేట్ చేయడం జరిగింది...ఈరోజు నేను ఈ సబ్జైలకు రావడం ఎందుకని డొనేట్ చేయడం అని ఎంతోమంది అనుకోవచ్చు గత ప్రభుత్వంలో నాపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టడం జరిగింది...తప్పుడు కేసులో ముగ్గురు ఎమ్మెల్యేలు కలిసి ఆ కేసులో నన్ను ఇబ్బంది పెట్టడం జరిగింది బాబుకు సంవత్సరం వయసున్నా కూడా జైల్లో నేను ఎన్ని ఇబ్బంది పడ్డానో అందరికీ తెలిసిందే..ఆరోజు కార్యకర్తలు ఎంత ఇబ్బంది పడ్డారో నాకు తెలుసు అన్నీ ఇబ్బందులు పడి ఈరోజు మమల్ని గెలిపించిన అభిమానలకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

# అభిషేకాలు మరియు విశేష పూల అలంకరణ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఈ రోజు శనివారం బహుళ అష్టమి, కృష్ణాష్టమి సందర్భంగా చిన్న కందుకూరు గ్రామంలో వెలసిన కాలభైరవ స్వామి కి మరియు కాళికా మాత అమ్మవారికి ఉదయం నుండి భక్తులు చేత అభిషేకాలు మరియు విశేష పూల అలంకరణ జరిగినది మధ్యాహ్నం ఒంటిగంటకు మహా అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ వారు నిర్వహించారు శ్రీరామదండు భజన సంఘం(పుల్లయ్య) వారిచే భజన జరిగినది చిన్న కందుకూరు గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# బద్వేల్ లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

వైభవంగా రుక్మిణి శ్రీకృష్ణుల కల్యాణోత్సవం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధి అనంతగిరి క్షేత్రం శ్రీకృష్ణ గీత మందిరమున శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకొని తెల్లవారుజా మునండి ఆలయ ధర్మకర్త యానకి పెంచలయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోవిళ్ల సుబ్బారెడ్డి,సెక్రటరీ, బోవిల్ల నందగోపాల్ రెడ్డి, క్యాషియర్స్ చెన్ను పల్లె రమణారెడ్డి, గోనుగుంట వెంకటసుబ్బారెడ్డి, మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి వివిధ రకాల ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు, అలాగే శ్రీ కృష్ణ అష్టమి పురస్కరించుకొని రుక్మిణి శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు, స్వామివారి కల్యాణంలో పలువురు భక్తాదులందరూ పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు, అనంతరం కళ్యాణం లో పాల్గొన్న పలువురికి అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ బి జె ఎస్ ఆర్, సుభాష్ గాయత్రి కళాశాల ఆధ్యాపక బృందం, పట్టణ పరిసర ప్రాంత ప్రజలు పలువురు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషం

**రాయచోటి ,ఆగస్టు 16: (ఉదయం ప్రతినిధి )**



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శనివారం రోరాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.అలాగే ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారులిప్రజలు ఇచ్చే ప్రతి అర్జీ కి అధికారులు, నాయకులు జవాబుదారితనంగా పనిచేయాలిలి.%శ్రీ%ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి విద్యుత్ మరియు రెవెన్యూ అధికారులకు ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్తును అందించి, రెవిన్యూ సమస్యలను తొందరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు..ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు.శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలోని వరిగ రోడ్ నందు నూతనంగా వెలిసినటు వంటి శ్రీ శ్రీ దేవకి యశోద కృష్ణ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిచిన్నమండెం టౌన్ నందు గల టిడిపి కార్యకర్త ముల్లంగి నవీన్ తండ్రి ముల్లంగి సుబ్బరాజా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిమండలంలోని చిట్లూరు గ్రామంలో వెలిసిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం లో శ్రావణమాసం 4 వ శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.మండలంలోని డి అబ్బవరం గ్రామం, కమ్మపల్లి లో వెలిసిన శ్రీ శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం లో శ్రావణమాసం 4 వ శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల మరియు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన చిన్నమండెం గ్రామస్తులు.

# ఉత్తమ మహిళా సి ఐ గా విజయలక్ష్మి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచినందుకు ఉత్తమ సిఐ గా ప్రశంసా పత్రం అందుకుంటున్న సీఐ విజయలక్ష్మి గారు గౌరవ మంత్రి శ్రీ టి జి భరత్ గారు, శ్రీ రంజిత్ బాషా ఐఏఎస్ గారు, జిల్లా కలెక్టర్ గారు మరియు శ్రీ విక్రాంత్ పాటిల్ ఎస్పీ, కర్నూలు గారి నుండి ప్రశంసా పత్రం అందుకుంటున్న సీఐ విజయలక్ష్మి గారు..ఆమె కర్నూల్ మహిళా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్నారు. శక్తి టీం జిల్లా ఇంచార్జి గా పనిచేస్తూ, మహిళలు, పిల్లల పట్ల జరుగు నేరాలను అరికట్టాలనే ఉద్దేశ్యం తో జిల్లాలో ఉన్న అంగన్వాడీ సెంటర్స్ , ప్రభుత్వ, ప్రవేటు స్కూల్స్ లల్లో పిల్లలకు మంచి , చెడులపై, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్, ఇంపార్టెన్స్ ఆఫ్ ఎడ్యుకేషన్, , లవ్ ఎఫైర్స్, సోషల్ మీడియా వల్ల పడే ప్రభావాలు తదితర విషయాలపై మరియు కాలేజీలల్లో ని విద్యార్థులకు కు ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, భ్రూణ హత్యలు, సైబర్ ఫ్రాడ్స్ తదితర విషయాలపై పిల్లలకు, విద్యార్థులకు, మహిళలకు అవగాహన కోసం మీటింగ్స్ ఏర్పాటు చేసి చెప్పుతూ, అత్యవసర సమయాలల్లో శక్తి యాప్" ఏ విధంగా ఉపయోగపడుతుందని, శక్తి యాప్ ద్వారా కంప్లైంట్స్ ఏవిధంగా చేయవచ్చు విషయాలను తెల్పడమైనది.

## కడప లో కన్నుల పండువగా "అట్ హెూమ్" కార్యక్రమం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఏర్పాటు చేసిన.. ఈ తేనీటి విందులో కమలాపురం, జమ్మలమడుగు, మైదుకూరు ఎమ్మెల్యేలు కృష్ణ చైతన్య రెడ్డి, చడిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప నగర పాలక కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు పాల్గొనగా.. వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. అట్ హెూమ్ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశ సమైక్యత సమగ్రత కొరకు, అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధికి ఐక్యంగా కృషి చేద్దామన్నారు. విధులు, బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిద్దామన్నారు. జిల్లాలో జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు, అన్ని శాఖల జిల్లా అధికారుల సమన్వయంతో.. అనతి కాలంలోనే జిల్లాను మరింత అభివృద్ధి స్థాయికి తీసుకెళుతామని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధిలో వైఎస్ఆర్ జిల్లాకు ఓ ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులను కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసిలు ప్రతి టేబుల్ వద్దకు వెళ్లి అధికారులను వారి కుటుంబ సభ్యులను పలకరించి పరిచయం చేసుకున్నారు.

# పిల్లల్ని తీసుకెళ్లొద్దు..




సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన కూలీ ఆగస్ట్ 14న విడుదల కానుంది. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మించిన ఈ చిత్రంలో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఏ (%ూ%) సర్టిఫికెట్ జారీ చేయడంతో చిన్న పిల్లలు చూడటానికి వీల్లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లోని ఐమ్యాక్స్ యాజమాన్యం నోటీసు జారీచేసింది.

సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబోలో తెరకెక్కిన ' కూలీ ' సినిమా గురువారం (ఆగస్టు 14) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా దేశ విదేశాల్లో సందడి వాతావరణం నెలకొంది. అదేరోజు హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ నటించిన 'వార్ 2' రిలీజ్ అవుతున్నా ఆడియన్స్ మాత్రం 'కూలీ'కే జై కొడుతున్నారు. హైప్‌కి తగినట్లుగానే అడ్వాన్స్ బుకింగ్స్‌లో రజినీకాంత్ సినిమా దుమ్మురేపుతోంది. ప్రీ బుకింగ్స్ ద్వారానే సుమారు ర.100 కోట్ల వరకు గ్రాస్ కలెక్ట్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు 'కూలీ' చిత్రాన్ని చూసేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఫస్ట్ డే టిక్కెట్లు దొరకని వాళ్లు బ్లాక్‌లో సైతం ఎంతైనా ఫర్లేదని కొనేస్తున్నారు. ఇంత హైప్ క్రియేట్ అయినా ఓ విషయంలో మాత్రం 'కూలీ' మేకర్స్‌కి నిరాశగా ఉంది. 18 ఏళ్లలోపు పిల్లలు ఈ చిత్రాన్ని చూడటానికి వీల్లేకుండాపోయింది.

ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్ 'కూలీ' విడుదల సందర్భంగా ఓ నోటీస్ జారీచేసింది. 'కూలీ' 'ఎ' రేటెడ్ మూవీ. అందువల్ల ఈ చిత్రానికి చిన్న పిల్లలను తీసుకురాకుండా ఉండాలని కోరుకుంటున్నాం. ఒకవేళ తీసుకొస్తే వారి వయసును నిర్ధారించే సర్టిఫికెట్‌ని తప్పనిసరిగా చూపించాలి' అని ఐమ్యాక్స్ యాజమాన్యం ప్రకటన జారీచేసింది. ఈ మేరకు ట్వీట్ కూడా చేసింది. రజినీకాంత్ సినిమా అంటే పిల్లలకు కూడా చాలా ఇష్టంగా చూస్తుంటారు. అయితే 'కూలీ'కి ఎ సర్టిఫికెట్ రావడంతో 18 ఏళ్లలోపు వారు చూడటానికి వీల్లేకుండా పోయింది.

# 'ది రాజా సాబ్'పై హైకోర్టులో పిటిషన్..



తాజాగా 'ది రాజా సాబ్' ఊహించని సమస్య ఎదురైంది. ఈ సినిమా నిర్మాతలపై ఢిల్లీకి చెందిన ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఈ సినిమా వాయిదా పడుతూ వస్తుండటం వల్ల తమకు భారీ నష్టం వాటిల్లిందని.. అందుకు నిర్మాతల నుంచి రూ.218 కోట్లు ఇప్పించాల్సిందిగా న్యాయస్థానాన్ని పిటిషన్లు కోరారు. ఈ సంస్థ పిటిషన్లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ 'ది రాజా సాబ్' కోసం రూ.218 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఇందుకుగాను ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ రైట్స్ హక్కులు ఇచ్చే విధంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో అగ్రిమెంట్ చేసుకుంది. పైగా సినిమాని ఎలాంటి పోటీలేని టైమ్ విడుదల చేయాలని ముందుగానే అనుకున్నారు. అయితే అనుకున్న సమయానికి షూటింగ్ పూర్తికాకపోవడం వల్ల ఈ మూవీ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రిలీజ్ కావాల్సిన ఈ సినిమాకి సంబంధించి షూటింగ్ కూడా ఇంకా కంప్లీట్ కాలేదని తెలుస్తోంది. దీంతో తాము చేసుకున్న ఒప్పందాన్ని మేకర్స్ ఉల్లంఘించారంటూ ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. తాము బయట అప్పులు చేసిన 'ది రాజా సాబ్'కి పెట్టుబడి పెట్టామని, వాయిదాల కారణంగా వడ్డీలు కూడా కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని ఆ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ఒప్పందం మీరినందుకు 'ది రాజా సాబ్' నిర్మాతలు తమకు రూ.218 కోట్లు వడ్డీతో సహా చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు.

వాస్తవానికి అన్ని వాయిదాల తర్వాత చివరికి ఈ ఏడాది డిసెంబర్ 5న సినిమాని విడుదల చేయనున్నట్లు మేకర్స్ అఫిషియల్‌గా ప్రకటించారు. అయితే షూటింగ్ ఇంకా పూర్తికాకపోవడం, వీఎఫ్ఎక్స్ వర్క్ ఆలస్యం అయ్యే అవకాశాలు ఉండటంతో డిసెంబర్‌లో కూడా రిలీజ్ కష్టమని అంటున్నారు. దీంతో ఈ మూవీ సంక్రాంతికే వస్తుందని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. ఈలోగా చిత్ర నిర్మాతలపై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం షాక్‌కి గురిచేస్తోంది. దీనికి తోడు ఇండస్ట్రీలో కార్మికుల సమ్మె కొనసాగుతుండటంతో రాజా సాబ్ షూటింగ్‌కి బ్రేక్ పడింది. ఇన్ని అవాంతరాల మధ్య సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో తెలియక ప్రభాస్ ఫ్యాన్షఅయోమనాకిని గురవుతున్నారు.

# కాంబో అదిరిందిగా!





న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం విభిన్న కథలను ఎంచుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్నాడు. ది ప్యారడైజ్తో పాటు మరో రెండు సినిమాలు లైన్లో ఉన్నాయి. అందులో ఒకటి శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రానున్న ప్రాజెక్ట్. కుబేర తరువాత నాని–శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో ఇది తొలి చిత్రం. ఈ సినిమాలో నాని సరసన సాయిపల్లవి నటించనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇంతకు ముందు ఈ జంట మిడిల్ క్లాస్ అబ్బాయి, శ్యామ్ సింగరాయ్ చిత్రాల్లో కలిసి నటించి మంచి విజయాలు సాధించారు. ముచ్చటగా మూడోసారి నాని–సాయిపల్లవి జంట శేఖర్ కమ్ముల సినిమాలో కనిపించ నుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కెరీర్ తొలినాళ్ల నుంచి ప్రేమకథలు, ఫ్యామిలీ స్టోరీలు చేస్తూ పక్కింటి కుర్రాడి ఇమేజ్ తెచ్చుకుని నేచురల్ స్టార్‌గా మారిపోయాడు నాని . ఆయన సినిమాల్లో లవ్, సెంటిమెంట్, ఫ్యామిలీ డ్రామా ఎక్కువగా ఉంటాయి. అయితే 'హిట్ 3'తో తనలోని మరోకోణాన్ని చూపిస్తూ ప్రేక్షకుల్ని భయపెట్టేశాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెలతో 'ది ప్యారడైజ్' చేస్తోన్న నాని అది కాకుండా మరో రెండు సినిమాలని లైనల్లో పెట్టాడు. అందులో ఒకటి శేఖర్ కమ్ముల తో చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే 'కుబేర'తో మంచి హిట్ అందుకున్న శేఖర్ కమ్ముల నానితో ఎలాంటి సబ్జెక్ట్ తీస్తాడోనని అందరిలోనూ ఆసక్తి నెలకొంది. పైగా వీరిద్దరి కాంబినేషన్లో వస్తోన్న తొలి సినిమా కావడంతో అప్పుడే అంచనాలు మొదలైపోయాయి. శేఖర్ కమ్ములకి బాగా ఇష్టమైన హీరోయిన్ సాయిపల్లవి. వీరి కాంబినేషన్లో 'ఫిదా', 'లవ్‌స్టోరీ' చిత్రాలు వచ్చాయి. సాయిపల్లవి తొలి తెలుగు చిత్రమైన 'ఫిదా' ఆమెకు ఎంత మంచి పేరు తీసుకొచ్చిందో తెలిసిందే. తెలంగాణ యాసలో ఆమె పలికిన సంభాషణలు ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేశాయి. అటు నానితో, ఇటు శేఖర్ కమ్ములతో సాయి పల్లవి ముచ్చటగా మూడోసారి నటించనుందన్న వార్త ఇప్పుడు ఆసక్తి కలిగిస్తోంది. మరి దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. అక్కినేని నాగచైతన్యతో గతంలో 'లవ్‌స్టోరీ'లో నటించిన ఆమె 'తండేల్'లోనూ తన సరసన నటించిన మెప్పించింది. సాయిపల్లవి ప్రస్తుతం బాలీవుడ్ ' రామాయణ 'లో నటిస్తోంది. ఇందులో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, యష్ రావణాసురుడిగా నటిస్తున్నారు. నమిత్ మల్హోత్ర నిర్మాణంలో నితేష్ తివారి తెరకెక్కించిన చిత్రం 'రామాయణ : ది ఇంట్రడక్షన్'కి సంబంధంచి క్యాస్టింగ్, క్రూ పరిచయం చేస్తూ వదిలిన గ్లింప్స్ అదిరిపోయే రెస్పాన్స్ సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేతలైన హన్స్ జిమ్మర్, రెహమాన్ కలిసి సంగీతాన్ని అందిస్తున్నారు.

# ఇష్టం లేకుండానే నటించా..



'అఆ' మూవీతో తెలుగు సినీ పరిశ్రమకి పరిచయమైంది మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ . ఆ తర్వాత శతమానం భవతి, ఉన్నది ఒకటే జిందగీ, కృష్ణార్జున యుద్ధం, హలో గురూ ప్రేమ కోసమే, రాక్షసుడు, రౌడీ బాయ్స్, కార్తికేయ 2, 18 పేజీలు, ఈగల్ తదితర చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇక సిద్ధ జొన్నలగడ్డతో చేసిన 'టిల్ల స్క్వేర్' సినిమాలో అయితే రెచ్చిపోయి మరీ నటించింది. అందాల ఆరబోతతో ప్రేక్షకులకు గట్టిషాకే ఇచ్చింది. కుందనపు బొమ్మలా ఉంటే అనుపమని అలా చూసి అందరూ అవాక్కయ్యారు. అసలు అలాంటి సినిమా ఎందుకు నటించిందని ఆమె ఫ్యాన్స్ నిలదీశారు. అయితే ఆ సినిమాలో నటించడటం తనకు కూడా కంఫర్ట్ అనిపించలేదని చెబుతోంది అనుపమ. ' పరదా ' సినిమా ప్రమోషన్లలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తోన్న ఆమె.. తాజాగా ' టిల్లు స్క్వేర్ ' మూవీ గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆ మూవీ నటిగా మంచి పేరు తీసుకొచ్చినా విమర్శలు కూడా రావడం బాధించిందని చెప్పుకొచ్చింది.

"టిల్లు స్క్వేర్'లో నేను లిల్లీ పాత్రని చేయడం నా అభిమానులకు నచ్చలేదు. వాళ్లకే కాదు నాక్కూడా అది నచ్చలేదు. అది తప్పు అని చెప్పను.. కానీ చేయకుండా ఉండాల్సింది అని అప్పుడప్పుడూ అనిపిస్తుంటుంది. ఆ పాత్ర ఒప్పుకోవడానికే చాలా టైమ్ పట్టింది. ఆ మూవీ చేయాలా.. వద్దా.. అని చాలా రోజులు ఆలోచించాను. ఛాలెంజింగ్‌గా తీసుకుని నటిద్దామని ఒప్పుకున్నా సెట్స్‌లో కాన్ఫిడెంట్‌గా ఉండలేకపోయేదాన్ని. సినిమాలోనూ, ప్రమోషన్స్‌లోనూ ఆ డ్రెస్‌లు కంఫర్ట్‌గా అనిపించలేదు. నిజం చెప్పాలంటే ఆ సినిమాలో నటిస్తున్నప్పుడు ప్రేక్షకులు నన్ను ఏమనుకుంటారోనని నాకు భయమేసింది. ఊహించినట్లే విమర్శలు వచ్చాయి' అని చెప్పుకొచ్చింది అనుపమ. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన 'డీజే టిల్లు' ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. అందులో రాధిక పాత్రలో నేహా శెట్టి అందాల ఆరబోత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దానికి సీక్వెల్‌గా వచ్చిన 'టిల్లు స్క్వేర్'లో లిల్లీ పాత్రలో అనుపమ పరమేశ్వరన్ అదరగొట్టింది. అప్పటివరకు పెద్దగా గ్లామర్ పాత్రలు చేయని ఆమె పొట్టి డ్రెస్సులు, కిస్సులు, రొమాన్స్ అంటూ రెచ్చిపోవడంతో అందరూ షాకయ్యారు. పద్ధతైన రోల్స్ చేసుకునేదానివి నీకేం పోయేం కాలం ఇలాంటి సినిమా చేశావని చాలామంది తిట్టిపోశారు. అయితే ఆ పాత్రకు ఎన్ని విమర్శలు వచ్చాయో అంతకంటే ఎక్కువగా ప్రశంసలూ దక్కాయి. ఆ చిత్రం ఘన విజయం సాధించడంతో ఆమెకు అవకాశాలు పెరిగాయి. ప్రస్తుతం 'పరదా' ప్రమోషన్లలో భాగంగా అనుపమ పరమేశ్వర్ బిజీగా మారిపోయింది. ప్రవీన్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 22న విడుదల కానుంది. ఈ చిత్రంలో తాను పోషించిన పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని... అందుకోసం ఎంతో కష్టపడ్డానని అనుపమ పరమేశ్వరన్ చెబుతోంది.

# ఏడుస్తూ వీడియో పెట్టిన సదా..



వీధి కుక్కల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న కుక్కకాటు ఉదంతాలపై మండిపడ్డ అత్యున్నత న్యాయస్థానం.. ఎన్‌సీఆర్ (దేశ రాజధాని ప్రాంతం)లోని వీధి కుక్కలన్నిటినీ షెల్టర్లకు తరలించాలని సోమవారం ఆదేశాలు జారీచేసింది. ఢిల్లీలో ఎక్కడా వీధి కుక్కలు కనబడటానికి వీల్లేదని, స్ట్రీట్ డాగ్స్ కి అనుకూలంగా సమర్పించే ఎలాంటి దరఖాస్తునూ అనుమతించేది లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు తీర్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతుండగా.. నటి సదా సోషల్ మీడియాలో వేదికగా ఈ విషయంపై స్పందించారు. వీధి కుక్కలను షెల్టర్లకు పంపించాలనే సుప్రీం కోర్టు తీర్పుపై సదా ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం ఎటు వెళ్తోంది? అంటూ తన అభిప్రాయాన్ని ఓ వీడియో ద్వారా పంచుకున్నారు. రాజధాని ప్రాంతంలో వీధి కుక్కలు కనబడటానికి వీల్లేదని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించడంపై ఆమె బోరున ఏడ్చేశారు. కుక్కలను షెల్టర్స్ కి తరలించమని సుప్రీం ఆదేశించినప్పటికీ.. నగరంలో 3 లక్షల స్ట్రీట్ డాగ్స్ ఉన్నాయని, వాటన్నిటికీ షెల్టర్ చూపించే కెపాసిటీ స్థానిక సంస్థలకు లేదని, చివరకు వాటిని చంపేసే పరిస్థితి వస్తుందని సదా వాపోయారు. సుప్రీం కోర్టు తీర్పుతో మరో ఏడెమినిమిది వారాలలో వీధి కుక్కల మాస్ కిల్లింగ్స్ చూడబోతున్నామని సదా కన్నీళ్లు పెట్టుకున్నారు.

రేబిస్ వ్యాధి రాకుండా స్ట్రీట్ డాగ్స్ కు వ్యాక్సిన్ ఇవ్వకపోవడం ప్రభుత్వ అసమర్థత అని, వాటి కోసం బడ్జెట్ కేటాయించి ఎన్నో ప్రోగ్రామ్స్ పెట్టినప్పటికీ స్థానిక సంస్థలు ఇంప్లిమెంట్ చేయలేదని సదా ఆరోపించారు. వీధి కుక్కలకు ఆహారం అందించడానికి, నివాసాలు ఏర్పాటు చేయడానికి యానిమల్ లవర్స్, కొని ఎన్జీవోలు తమవంతు సహాయం అందించడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారన్నారు. కుక్కలు, పిల్లలు అనారోగ్య బారిన పడితే ట్రీట్మెంట్ అందిస్తున్నారన్నారు. తాను ఎన్నో ఏళ్ల నుంచి మూగజీవాల కోసం సాయం చేస్తున్నానని, కానీ ఎన్జీవోలకు సర్కార్ నుంచి ఎటువంటి సపోర్ట్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఓ భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈ సినిమాని అభిమానులు SSMB 29 అనే వర్కింగ్ టైటిల్ తో పిలుచుకుంటు న్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటోంది. అప్డేట్స్ కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన అభిమానుల కోసం, ఇటీవల మహేష్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ 'గ్లోబ్ ట్రాటర్' అనే హ్యాష్ ట్యాగ్ తో ఓ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు.

మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ లాంచ్ చేస్తారని భావించిన ఫ్యాన్స్ కాస్త డిజప్పాయింట్ అయినప్పటికీ, రాజమౌళి సినిమా నుంచి ఏదొక పోస్టర్ వచ్చినందుకు ఖుషీ అవుతున్నారు. మహేష్ ఫేస్ రివీల్ చేయకుండా మెడలో వేసుకున్న మాల మాత్రమే కనిపించేలా SSMB 29 పోస్టర్ డిజైన్ చేశారు. అందులో ఉన్న లాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శివ నామాలు, త్రిశూలం, ఢమరుకం, నంది ఉండేలా ఈ లాకెట్ ను రూపొందించారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో లాకెట్ కు డిమాండ్ పెరిగిపోయింది. మహేష్ మెడలో ఉన్న మాల, లాకెట్ ఎక్కడ దొరుకుతాయి? వాటి ప్రత్యేకత ఏంటి? వంటి విషయాలు తెలుసుకోడానికి నెటిజన్లు ఆసక్తి కనబరుస్తున్నారు.మహేష్ బాబు మెడలో ధరించిన మాల పేరు ' కరుంగలి మాల '. ఇది నల్లమల చెక్క (ఎబోనీ వుడ్)తో

# ఎక్కడ దొరుకుతుందంటే..

చేసిన ఒక ఆధ్యాత్మికమైన మాల. దీన్ని మెడలో ధరించే ఆభరణంగానే కాకుండా జపమాలగా కూడా ఉపయోగిస్తారు. ఎప్పటి నుంచో హిందూ సంప్రదాయాల్లో ఈ మాల ఉన్నప్పటికీ, ఇటీవల కాలంలో బాగా పాపులర్ అయింది. ధనుష్, శివ కార్తికేయన్ వంటి సినీ ప్రముఖులతో పాటు పలువురు రాజకీయ నాయకులు, క్రికెటర్ల మెడలో కనిపించడంతో సామాన్య ప్రజల్లోనూ కరుంగలి మాలపై ఆసక్తి పెరిగిపోయింది. ముఖ్యంగా యూత్ లో క్రేజీగా మారిపోయింది.

కరుంగలి మాలను కారుకలి అనే చెట్టు నుంచి తయారు చేస్తారని పండితులు చెబుతున్నారు. కారుకలి అనే చెట్టునే కరుంగలి అని కూడా పిలుస్తారు. ఈ చెట్టుకు విద్యుదయస్కాంత వికిరణాలు, కంపనాలను ఆకర్షించే శక్తి ఉంటుందని.. ఆ కారణంగానే నల్లమల చెట్లను ఆలయ గోపురాలు, ఆలయ విగ్రహాల తయారీలో ఉపయోగిస్తారని కూడా చెబుతుంటారు. ఆ చెట్టు కాండం నుంచే ఈ మాలను తయారు చేస్తారట. తమిళనాడు అటవీ ప్రాంతాల్లో కరుంగలి మాలలు విరివిరిగా లభిస్తాయి. సైజుని బట్టి మాల ధర వేర్వేరుగా ఉంటుంది. ఆన్ లైన్ లోనూ 'కరుంగలి మాల' పేరుతో అమ్మకాలు జరుగుతున్నాయి. కాకపోతే అవి ఒరిజినలా? కాదా? అనేది చెప్పలేమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,